


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 15 | జూలై | 2025 | పేజీలు : 20




# మహిళలను కోటీశ్వరులను చేయడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మంత్రి శ్రీధర్ బాబు

కాటారంలో ఇందిర మహిళ శక్తి సంబరాలు

మహిళలను అభివృద్ధి చేసేందుకు సోలార్ ప్లాంట్లు, బస్సులు

మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ

కాటారం, జూలై 14, మేజర్ న్యూస్ సూర్య : కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కాటారం మండల కేంద్రంలోని బి ఎల్ ఎం గార్డెన్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొని స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలుఅందించామని . వడ్డీ లేని రుణాలను కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టిందని తెలిపారు మిగతా 2లో..

## డాక్టర్స్ కాపురంలో రీల్స్ చిచ్చు

రీల్స్ వ్యవహారం ఆత్మహత్యకు దారి తీసింది

భార్య, ఇద్దరు కూతుర్లు ఉండగానే

యువ డాక్టర్ సృజన్ చెట్టా పట్టాల్

మనస్థాపంతో భార్య ప్రత్యూష ఆత్మహత్య

కుటుంబంలో కలతలు రేపిన వ్యవహారం



2 లో





## ఎస్పీ సమక్షంలో ఐదుగురు నిషేధిత మావోయిస్టులు లొంగుబాటు

లొంగిపోయిన వారిలో ఒకరు ఏసిఎం, ఇద్దరు మహిళలు

లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులు అందించిన ఎస్పీ

2 లో


సూర్య 19 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నేటి దినపత్రిక సూర్య 18 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 19 వ సంవత్సరంలోని అడుగెడుతున్న శుభసందర్భంగా

తెలంగాణ గిరిజన బాలిక ఉన్నత పాఠశాల

హెడ్మాస్టర్ & హాస్టల్ వార్డెన్


## వర్షాలు లేక ఎండుతున్న నారుమళ్లు

2 లో




సూర్య 19 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు





నేటి దినపత్రిక సూర్య 18 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 19 వ సంవత్సరంలోని అడుగెడుతున్న శుభసందర్భంగా

తాటి జోశ్విత్ సృష్టి అన్విక

సూర్య



## వర్షాలు లేక ఎండుతున్న నారుమళ్లు

వెంకటాపురం నూగూరు జులై 14 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో నెల రోజులుగా అనుకున్నంత వర్షం పడక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు లోటు తప్ప అధిక వర్షం కురువలేదు. చెరువులు, కుంటలు నీళ్లు లేక వెల వెల బోతున్నాయి. బోర్ల ఆధారపు పంటలు తప్ప చెరువు, కుంటలు, వర్షధార పంటలు పండవని రైతులు ఆందోళన చెందుతున్నారు. బోరు ఉన్న రైతులు మినహా ఇతర రైతులు ఎవరూ ఇప్పటి వరకు వరి నారు పోయలేదు. అక్కడక్కడ నారు పోసిన రైతుల నారు మల్లు, నీటి తడి లేక ఎండి పోతున్నాయి. ఇప్పటికే నారు మల్లు పోయడం ఆలస్యం అయ్యిందని, నారు పోయడం ఆలస్యమైతే నాట్లు ఆలస్యం అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నారు మడి పోసుకున్నా నీళ్లు రాకపోతే నారు ఎండి పోతుందని, పూర్తి స్థాయిలో నీళ్లు వచ్చేటప్పటికి నాట్లు వేద్దామనా నారు ముదిరిపోయే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. వర్షధారంగా సాగు చేసే వరి మండలంలో 10 శాతం కుడా సాగుకు నోచుకోలేదు. పొలాలన్నీ ప్రస్తుతం బీళ్లుగా ఉన్నాయి. చెరువులు, కుంటలు నీళ్లు లేక బోసిపోతున్నాయి.

## డాక్టర్స్ కాపురంలో రీల్స్ చిచ్చు

హసన్పర్తి, జులై 14, మేజర్ న్యూస్ (సూర్య): కేఎంసీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, మెడికవర్ హాస్పిటల్లో కూడా కన్సల్టెంట్ గా పని చేస్తున్న ఓ యువ డాక్టర్. భార్య, ఇద్దరు కూతుళ్లు ఉండగానే రీల్స్ చేస్తున్న మరో అమ్మాయితో ప్రేమాయణం కొనసాగించాడు. ఈ వ్యవహారం డాక్టర్ కుటుంబంలో కలతలు రేపింది.ఫలితంగా ఆ డాక్టర్ భార్య ఆదివారం సాయంత్రం హసన్పర్తిలోని తన ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందింది. ఆమె కూడా డాక్టర్ కావడం విశేషం. ఉన్నత కుటుంబంగా గుర్తింపు ఉన్న వారి ఇంట్లో రీల్స్ ప్రేమాయణం విషాదం నింపింది. హసన్పర్తి పోలీసులకు డాక్టర్ ప్రత్యూష కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ మట్టెవాడకు చెందిన డాక్టర్ ప్రత్యూష కేఎంసీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అల్లాడి సృజనకు 2017లో వివాహం జరిగిందని తెలిపారు. వీరికి 2018లో మొదటి సంతానం కూతురు జన్మించింది. గత జనవరిలో రెండో సంతానంగా రెండో కూతురు జన్మించింది. అయితేఎనిమిది నెలలుగా ఇన్స్టాగ్రామ్లో రీల్స్ చేస్తున్న ఓ యువతితో డాక్టర్ సృజన్ కు పరిచయమై ప్రేమాయణం సాగించినట్లు సమాచారం. ఇదే విషయం కాస్తా ఇంట్లో తెలియడంతో డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ సృజన్ మధ్య తీవ్రస్థాయిలో గొడవలు జరిగాయని, తన కూతురును మానసికంగా, భౌతికంగా బాధపెట్టారని, సృజన్ తల్లిదం డ్రులు కూడా కొడుకు సృజన్ ను మందలించకుండా తమ కూతురునే ఇబ్బందులు పెట్టారని ప్రత్యూష కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ కూతురు మరణా నికి కారణమైన డాక్టర్ సృజన్ తోపాటు, కుటుంబ సభ్యులను, సదరు యువతిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఫిర్యాదు మేరకు హసన్ పర్తి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

ఆర్థిక వ్యవస్థ కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే కాలంలో మహిళలను కోటీశ్వరులు చేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులను అద్దెకు నడుపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అవకాశం కల్పించిందని, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను సంఘాల ద్వారా ఏర్పాటు చేసి రెడ్ కో సంస్థ ద్వారా తిరిగి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, తద్వారా ప్రభుత్వానికి విద్యుత్ విక్రయించి సంఘాల సభ్యులకు ఆదాయ సమకూర్చేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలు తీసుకొచ్చినట్లు తెలిపారు.రు.36,34,751 లక్షల ప్రమాద బీమా, రుణ బీమా రూ.30 లక్షలు, బ్యాంకు లింకేజీ రూ.10,30 కోట్లు, 69,03 లక్షల వడ్డీలేనీ రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కాటన్ డివిజన్ లో మొత్తం 3161 మహిళా సంఘాలలో 32070 పంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ తప్పిదం వల్ల రాష్ట్రంలో మహిళలకు సముచిత స్థానం లభించలేదని ధ్వజమెత్తారు.గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను కుప్పకూలిచిందని, ఇప్పుడిప్పుడే గాడిన పెడుతున్నామని అన్నారు.వారం రోజుల్లో మండలానికి 100 మంది మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమం నిర్వాహనకు చర్యలు చేపట్టాలని డిఆర్డిఓకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ ల ఆర్థిక అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఇందిర మహిళ శక్తి



క్యాంటీన్లను, వడ్డీ లేని రుణాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, యూనిఫామ్స్ కుట్టించే పనులు, గణపురం, మహాదేవపూర్ మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు ఏర్పాటు చెయ్యనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులు ఇస్తూ ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. మహిళా సాధికారతకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఆత్మహత్య చేసుకున్న ఆరు రైతు కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాలకృష్ణ, సమ్మక్క సారక్క జిల్లా మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు శ్రీలత, కార్యదర్శి రజిత తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీ సమక్షంలో ఐదుగురు నిషేధిత మావోయిస్టులు లొంగుబాటు

### లొంగిపోయిన వారిలో ఒకరు ఏసిఎం, ఇద్దరు మహిళలు

### లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులు అందించిన ఎస్పీ

ములుగు, సూర్యప్రతినిధి జూలై 14 (మేజర్ న్యూస్): జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ సమక్షంలో సోమవారం ఐదుగురు సిపిఐ మావోయిస్టులు లొంగిపో యారు. లొంగిపోయిన మావోయిస్టులకు ఎస్పీ రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలను వెల్లడించారు. జిల్లా పోలీసులు, సిఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం సంయుక్తంగా చేపట్టిన పోరు కన్నా ఊరు మిన్న-మన ఊరికి తిరిగి రండి అనే అవగాహన కార్యక్రమం ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి తెలుసుకొని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హోదాలలో పనిచేస్తున్న 2 మహిళలతో పాటు ఐదుగురు మావోయిస్టు సభ్యులు లొంగిపోయినట్టు ఎస్పీ వివరించారు. వీరిలో ఒకరు ఏసీఎం హోదాలో, నలుగురు పార్టీ సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 2025 నుండి ఇప్పటివరకు, ములుగు జిల్లాలో మొత్తం 73 మంది మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హోదాల్లోని సభ్యులు జనజీవన స్రవంతిలో కలిశారు. వీరిలో డివిసీఎం 03, ఏసీఎం 10, పీఎం 22, మిలీషియా సభ్యులు 29, ఆర్పిసి సభ్యులు 1, డికెఎం ఎస్, కేఏఎఫ్ఎస్ 2, సీఎన్ఎం సభ్యులు 6 మంది ఉన్నారు. వీరందరికీ పునరావాస పథకానికి అనుగుణంగా తగిన సదుపాయాలు ప్రభుత్వం ద్వారా అందించబడుతు న్నాయి. మావోయిస్టు పార్టీ రోజు రోజుకూ క్షీణిస్తున్న పరిస్థితిని చూస్తూ, క్రింది స్థాయి క్యాడర్లు పై స్థాయి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ, రహస్య ఉద్యమ జీవితాన్ని వదిలి తాము కూడా కుటుంబాల వెంట శాంతియుత జీవితాన్ని గడపాలని భావిస్తున్నారని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఇదే కారణంగా



ఇప్పటివరకు ములుగు జిల్లాలోనే 73 మంది సాయుధ మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు జనజీవన స్రవంతిలో కలిశారు. అడవుల్లో ఉన్న ఆదివాసీ గ్రామాల ప్రజలు మావోయిస్టులకు సహకరించడం మానేయడంతో, ఆహార పదార్థాలు కూడా అందక, క్యాడర్ల ఆరోగ్యం క్షీణించిందని తెలుస్తోంది. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి నడవడానికి కూడా శక్తి లేనంతగా శారీరక పరిస్థితి దిగజారినట్టు తెలుస్తుంది. వీరిలో 90 శాతం పైగా క్యాడర్లు నిరుపేద ఆదివాసీలు. తమ కుటుంబాల అభివృద్ధి కోసం మావోయిస్టు పార్టీని వీడి, ప్రజాస్వామ్య ప్రభుత్వాల మార్గంలో అభివృద్ధికి భాగస్వాములవుతున్నా రని ఇది నిజంగా శుభపరిణామంగా భావిస్తున్నట్టు ఎస్పీ తెలిపారు. మావో యిస్టు పార్టీలో ఇంకా ఉన్న సభ్యులకు విజ్ఞప్తి ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. మీరు కూడా పోరు కన్నా ఊరు మిన్న – మన ఊరికి తిరిగి రండి అనే నినాదాన్ని నమ్మి జనజీవన స్రవంతిలో కలవాలని, ఇప్పటివరకు లొంగుబాటు చేసిన 73 మంది సాయుధ సభ్యులకు లక్షల రూపాయల నగదు రివార్డులు, తక్షణ సహాయం, పునరావాస సదుపాయాలు అందించబడ్డాయని



తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి పట్ల బలమైన నిబద్ధతను ఉన్నది. పోలీసు శాఖ కూడా తన వంతు బాధ్యతగా కృషి చేస్తున్నది. కర్రెగుట్టల అటవీ ప్రాంతాల్లోని ఆదివాసీలు తమ సంపదను స్వేచ్ఛగా ఉపయోగించుకునేలా పోలీసు శాఖ, కేంద్ర బలగాలు అవసరమైన పోలీసు క్యాంపులు ఏర్పాటు చేయనున్నాయి. మీరు నమ్మకంతో కానీ, భయంతో కానీ మావోయిస్టులకు సహకరిస్తే, మీ ప్రాంతాలు అభివృద్ధి చెందవు. అభివృద్ధి కేవలం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ద్వారా మాత్రమే ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజల శాంతియుత జీవనం, అభివృద్ధి మా పోలీసు శాఖ ధ్యేయం అన్నారు. సోమవారం లొంగిపోయిన 5 మంది మావోయిస్టు సభ్యులకు తక్షణంగా ప్రతి ఒక్కరికి 25,000 చొప్పున 1,25,000 ఇవ్వబడింది. తదుపరి వారి హోదాల ఆధారంగా మిగిలిన 6,75,000ను ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు అందిన అనంతరం వారి ఖాతాల్లో చెక్కుల రూపంలో జమ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ,



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

స్టేషన్ ఘనపూర్, జులై 14,మేజర్ న్యూస్(సూర్య):వన మహోత్సవంలో బాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలోని 1 వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ ఎం.అరుణ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం సోమవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రియాజ్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మనం నాటిన మొక్కలు భావితరాలకు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు.చెట్లు సకల జీవకోటికి ప్రాణవాయువు అందిస్తూ ప్రాణాలను కాపాడుతాయని తెలిపారు.ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు టి ఉపేంద్ర, వి.శోభారాణి,కె.అనురాధ,గర్భిణీలు, బాలింతలు, పిల్లలు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం నిత్యావసర వస్తువుల అందచేత



ఏటూరునాగారం, జులై 14,(మేజర్ న్యూస్ సూర్య): ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైనటువంటి మండల కేంద్రానికి చెందిన ,బండారి రాజు కోసం కాళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో మాల మహానాడు సంఘం వ్యక్తుల నుంచి ఆర్థిక సహాయం పది వేల రూపాయలను, నిత్యవసర సరుకులు, 50 కేజీల బియ్యం సోమవారం వారి ఇంటికి వెళ్లి బండారి రాజుకు అందజేయడం జరిగింది రాజు కోసం సహాయం చేసిన ప్రతి ఒక్కరి కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో మాదరి చంద్రమౌళి మాదరి రాంబాబు పెంచికల లక్ష్మీనారాయణ గోస్కుల రాంబాబు మాదరి రాజు మాదరి రాంబాబు మాదరి అశోక్ బత్తుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి



జఫర్ గడ్, జూలై 14 మేజర్ న్యూస్ సూర్య: మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అంగన్వాడి సూపర్డెంట్ అనిత అన్నారు. సోమవారం మండలంలోని తీగారం గ్రామంలో ఒకటవ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో వనమహోత్సరాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో వనమహోత్సవాలు సమాజానికి మీరు చేస్తుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతు బాధ్యతగామొక్కలను నాటి వాటిని పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయురాలు గీత అంగన్వాడి ఉపాధ్యాయులు ఇందిరా ఆయా మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తాడ్వాయి జూలై 14మేజర్ న్యూస్ సూర్య : హైదరాబాద్ ప్రజా భవన్ లో సోమవారం రాష్ట్ర మంత్రి సీతక్క ,అడ్లూరి లక్ష్మణ్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.వెనుకబడిన ములుగు జిల్లా అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ఖాన్ ,ములుగు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి ,రాజేంద్ర నాథ్ అడ్వకేట్, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్తి ఉన్నత పాఠశాలకు రూ.5000 విరాళం

### తక్కలపల్లి మురళీధర్ రావు



వర్ధన్నపేట జులై 14 మేజర్ న్యూస్ సూర్య: మనబడి పిలుస్తుంది శీర్షికకు స్పందించిన పూర్వ విద్యార్థి బత్తిని సురేష్ సలహా మేరకు ల్యాబర్తి ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థి తక్కలపల్లి మురళీధర్ రావు స్పందించి పాఠశాల విద్యార్థుల కొరకు షూస్, సాక్స్ , తెలుగు, హిందీ హ్యాండ్ రైటింగ్ బుక్కుల నిమిత్తం సోమవారం రూ.5000 రూపాయలు ఉపాధ్యాయులకు అందజేశారు. పిల్లలకు బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత తక్కలపల్లి మురళీధర్ రావు మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకునేందుకు ధనవంతుగా సహకారం అందించేందుకు ముందుకు రావడం జరిగింది అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఉపాధ్యాయులు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్ననత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, హరిలాల్, రమణారావు, జలగం రఘువీర్, విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహణ




ఏటూరునాగారం, జులై 14,( మేజర్ న్యూస్ సూర్య ): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారంలో సోమవారం,ప్రథమ సంవత్సర విద్యార్థులకు సిలబస్, క్రెడిట్ సిస్టం, గ్రేడింగ్ విధానం, నైపుణ్య, సామర్థ్యపరమైన కోర్సుల వంటి అకాడమిక్ సంబంధమైన విషయాల వివరణ కోసం కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ డి. నవీన్ అధ్యక్షతన ఇట్టి కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి, మాట్లాడుతూ విద్యార్థులు వారి వారి కోర్సులకు అనుబంధంగా ప్రవేశపెట్టబడిన వివిధ నైపుణ్య, సామర్థ్య కోర్సులను తప్పనిసరిగా నేర్చుకొని డిగ్రీ స్థాయిలో సంపూర్ణ జ్ఞానంతో బయటకు వెళ్లి ఉన్నత విద్యను,పోటీ పరీక్షలలో విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సి హెచ్ వెంకటయ్య, ఐక్యూఏసి కన్వీనర్ డాక్టర్ పి.జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, జీవవేణి, సుమలత, భావన, భాస్కర్, అభిలాష్ తదితర కోర్సు ల అధ్యాపకులు పాల్గొని వారి వారి కోర్సులకు సంబంధించిన వివరాలను విద్యార్థులకు అందించారు.

## సుదర్శనాచార్యులకు మాతృవియోగం



గీసుగొండ జులై 14 మేజర్ న్యూస్ (సూర్య) ఊకల్ నాగేంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనా చార్యులు మాతృమూర్తి సముద్రాల విజయలక్ష్మి (73) ఆదివారం రాత్రి వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో మృతి చెందారు.కొద్ది రోజులుగా నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతు రాత్రి తుదిశ్వాస విడిచారు.కాగా సముద్రాల విజయలక్ష్మి భౌతికకాయానికి నివాళులర్పించేందుకు స్వగ్రామమైన చింతపల్లిలో సోమవారం ఉదయం నుంచి స్థానికులతో పాటు పలు గ్రామాల నుంచి ప్రజలు,ప్రముఖులు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు.టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సుదర్శనా చార్యులు కు ఫోన్ చేసి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

## బాధిత కుటుంబానికిమాజీ వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి ఆర్థిక సాయం

స్టేషన్ ఘనపూర్, జులై 14,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో బట్టమేకల అనిల్ యాదవ్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాదు.ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం యాదవ సంఘం సభ్యులతో సుధీర్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యాదవ సంగం యూత్ సభ్యులు వినాయక చవితి ఉత్సవాలకు రేకుల షెడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరగా షెడ్డు నిర్మాణానికి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం కుల పెద్దమనిషి తాటికొండ రమేష్ యాదవ్,సంఘం సొసైటీ చైర్మన్ ఎడమ కట్టమల్లు, ఎడమ గట్టయ్య, ఒడితం గౌరయ్య, దాసరి మొండయ్య, దాసరి కొమురయ్య, తాటికొండ సంపత్, ఎడమ పెద్దపురం, ఎడమ అశోక్, మాజీ వార్డు మెంబర్ ఎడమ రమేష్ ,బర్మ మల్లేశం, ఎడమ యాకయ్య, ముంత సాయిలు, ఒడితం రమేష్, వేముల కుమార్, బర్మ రాజయ్య,ఎడమ సంజీవులు, మేకల రాజయ్య, మేకల లారా, అక్కెనపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణికి 75 ఫిర్యాదులు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి జూలై 14 (మేజర్ న్యూస్): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 25, ఉపాధి కల్పనకు 02, పెన్షన్ 03, ఇతర శాఖలకు సంబంధించినవి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారం

## వేగవంతం కావాలి

### క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి కాగానే సమాచారాన్ని దరఖాస్తుదారునికి తెలియ చేయండి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 14, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ౘ జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఒకే సమస్య పైన పలు మార్లు వినతిని సమర్పించకుండా ఎప్పటికప్పుడు గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తు లకు సంబందించి క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి కాగానే తీసుకున్న నిర్ణయన్ని సదరు వ్యక్తి కి సమాచారాన్ని చేరవేయాలన్నారు. లేనిచో మళ్ళీ అదే సమస్య పైన వినతి సమర్పించేందుకు గ్రీవెన్స్ కి ప్రజలు రావలిసిన అవసరం ఏర్పడుతుం దన్నారు. పదే పదే గ్రీవెన్స్ కి వచ్చి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని, వారి సమస్య పరిష్కారం జరిగే తీరును వివరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఆర్డివో లు, కలెక్టరెట్ ఏవో, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.





## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 14, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాకు చెందిన ప్రజలు 206 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించడంలో అధికారులు ఆలస్యం చేయవద్దన్నారు. ప్రజావాణి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ ఇటుక భట్టి నిర్వాకుల పై చర్యలు తీసుకుంటాం

### తొర్రూర్ తహశీల్దార్ శ్రీనివాస్



తొర్రూర్ జులై 14 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రభుత్వ అనుమతులు లేని అక్రమ ఇటుక బట్టి నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని తొర్రూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో పత్తేపురం మడిపల్లి వెంకటాపురం వెల్లికట్ట మడూర్, గుర్తురు గ్రామాల పరిధిలో ఆక్రమంగా భట్టీలు నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, రెండు మూడు రోజుల్లో బట్టి నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి బట్టీలకు అనుమతి ఉందా లేదా పరిశీలించిన అనంతరం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు నిర్వహిస్తున్నారని నిర్ధారణ అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా అక్రమ మట్టిని అక్రమంగా ఇసుక దందాలు చేసినట్టు మా దృష్టికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే లేదని ఆయన హెచ్చరించారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ , జూలై 14, మేజర్ న్యూస్ సూర్య : ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి , హౌసింగ్ పీడీ గణపతిలు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తు లను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని






జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 150 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 58, పిడి హౌసింగ్ 25, జి డబ్ల్యూ ఎం సి 13 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 54 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో స్వీకరీంచిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిబిసిడివో పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**పాఠశాల స్థాయి నుండే మొక్కల ప్రాధాన్యత ను తెలపాలి**

**అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఉపయోగపడే మొక్కలు ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 14, మేజర్ న్యూస్ సూర్య:పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, పాఠశాల స్థాయి నుండే మొక్కల ప్రాధాన్యత తెలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ తరపున చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్పసరమడ్ల అంగనవాడి కేంద్రాల్లో మొక్కలు



నాటి వన మహోత్సవాన్ని ప్రారంభించారు. వనమహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా స్త్రీ ,శిశు,సంక్షేమ శాఖకు 500 మొక్కలు నాటాలన్న లక్ష్యం కి అనుగుణంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాలుష్య రహితంగా మారుతున్న పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని.. తెలిపారు. అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పండ్ల, ఔషధ మొక్కలను నాటడం ద్వారా అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల న్యూట్రిషన్ స్థాయిని కూడా మార్పు చేయవచ్చన్నారు. అనంతరం కేంద్రంలో ఉన్న గర్భిణీలు, బాలింతలను అంగన్వాడీ సేవల గురించి అడిగి తెలుసు కున్నారు . కేంద్రంలో ఉన్న గ్రుడ్లు, పప్పు నిల్వల నాణ్యతను పరిశీలించారు. ప్రీ స్కూల్ పాఠ్యాం



శాలు ఏ విధంగా బోధిస్తున్నారని, పిల్లలను అడిగి తెలుసుకున్నారు . కార్యక్రమంలో స్త్రీ ,శిశు సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్, సీడీపీఓ సత్యవతి , సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై.14, మేజర్ న్యూస్ (సూర్య): గ్రీవెన్స్ లో దరఖాస్తులు సమర్పించిన ప్రజల యొక్క వినతులను అధికారులు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ప్రజలనుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా పెద్దవంగర మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన శైలజ ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పొందిన ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుటకు స్థలం సరిపోక పోవడం వలన తన పేరు మీద ఉన్న వేరే స్థలంలో అట్టి సాంక్షన్ ఇప్పించగలరని కోరారు.గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి దూర ప్రాంతాల నుండి విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున, అట్టి విద్యార్థుల కోసం సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య వారు కోరారు.బయ్యారం మండలం కోతగూడెం గ్రామానికి చెందిన బానోత్ రాములు తనకు బ్యాంకు వారు రుణమాఫీ చేయలేదని, అదే విధంగా బ్యాంకు లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగా పై అధికారుల నుండి లెటర్ కావాలని అడుగుతున్నారని, దయచేసి





బ్యాంకు వారికి లెటర్ ఇప్పించి లోను ఇప్పించగలరని కోరారు.గూడూరు మండలం సీతానాగారం గ్రామం భూక్య ధర్మ తండాకు చెందిన దారావత్ రాజీ భర్త తేజ్యా తన భర్త ఆక్సిడెంట్ లో చనిపోయాడని, రేషన్ కార్డులో నా పేరు వేరే వారి కార్డుపై తప్పుగా చేర్చినందున ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కాలేదని, దయతో తనకు రేషన్ కార్డులోని తప్పును సరిచేసి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని కోరారు.మహబూబాబాద్ జిల్లా కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ జంపాల చక్రధర్, ప్రెస్ రిజిస్ట్రేషన్, ఆర్.ఎన్.ఐ అనుమతులు లేకుండా ఇష్టాను రీతిగా వార్తలు రాస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న పత్రికలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి (189) దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు చర్యలకై ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్.పి.సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓమధుసూధనరాజు, ఇంచార్జి సి.పి.ఓ అశోక్, ఏ.డి.సర్వే ల్యాండ్ నరసింహ మూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.డి గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఎల్.డి.ఎం యాదగిరి, డి.ఎం సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, ఇంచార్జి డి.డబ్ల్యూఓ శిరీష, ఎంప్లాయి మెంట్ అధికారి రజిత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, డి.పి.ఓ హరిప్రసాద్,డి.హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, వివిధ మండలాల తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టరేట్‌ను సందర్శించిన సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి

**కలెక్టరెట్ లో ఉన్న వివిధ శాఖలకు**

**చెందిన విభాగాలను వివరించిన కలెక్టర్**



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 14, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సోమవారం సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి సందర్శించారు.ముందుగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి కి ఘన స్వాగతం పలికారుఇటీవల ఎన్ఏఎస్ ఫలితాల్లో దేశంలో ఎంపిక అయిన 50 జిల్లాలో జనగామ కు చోటు దక్కిన నేపథ్యంలో ఎన్ ఏ ఎస్ పరీక్ష కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ను, క్షేత్ర స్థాయిలో వివిధ పాఠశాల లలో ఎలా అమలు చేసారో పి పి టి ద్వారా విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరి కి తెలిపారు. అనంతరం కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కి స్వయం గా కలెక్టరెట్ లోని వివిధ విభాగాల అధికారులను, ఎక్కడెక్కడ ఏ శాఖ కి ఛాంబర్ లు కేటాయించారో తదితర అంశాలను వివరించారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై దృష్టి సారించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ప్రజల నుండి దరఖాస్తు లు స్వీకరించిన కమిషనర్**

**జీడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం**



వరంగల్ టౌన్, జూలై 14, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి)కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 119 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపార కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , డి ఎఫ్ ఓ శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు , పన్నుల అధికారి రామకృష్ణ, ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్, రవీందర్ రాడేకర్ ,హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ,ఎం హెచ్ ఓ డా.రాజేష్ ,హెచ్ ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు గుంతల రోడ్డు మరమ్మతు

**దంతాలపల్లి ఎస్ఐ పిల్లల రాజు**

**ఎస్ఐ పనితీరును అభినందించిన మండల ప్రజలు**



దంతాలపల్లి జూలై 14 (సూర్య న్యూస్): దంతాలపల్లిమండల కేంద్రం నుండి వేములపల్లి గ్రామం వరకు సూర్యాపేట రోడ్డు పై ఉన్న అనేక గుంతల వల్ల వాహనదారులు ప్రయాణంలో ఇబ్బంది పడుతు,పలు ప్రమాదాలకు గురవుతున్నారు, ప్రయాణంలో ఇబ్బంది పడుతున్నారు ఇట్టి విషయంపై స్పందించిన దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు సొంత ఖర్చుతో సిమెంట్ కాంక్రీట్ తో సోమవారం గుంతలను పూడ్చి, వాహనాలు ప్రమాదాలకు గురి కాకుండా ఉండుటకు కృషి చేశారు,ఈ విషయాన్ని చూసిన పలువురు, మండల ప్రజలు ప్రముఖులు ఎస్సై రాజు పనితీరును అభినందించారు, పాడైపోతున్న రోడ్ల వలన వాహనదారులు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండుట కొరకు మా వంతు సహాయం చేశామని ఎస్ఐ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, జన్నయ్య , నరసయ్య,గణేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి చూపాలి



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్యప్రతినిధి జులై 14 (మేజర్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయి గ్రౌండింగ్ కాక మిగిలిన ఉన్న ఇండ్లు వారంలోగా నిర్మాణ పనులను గ్రౌండింగ్ చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లాను ముందు వరుసలో ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కోరారు. మండలాల వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గు పోసి,ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో ఇసుక అందుబాటులో ఉందని, లబ్ధిదారులకు కేటాయించిన దగ్గరి నుండి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు, వివరాలను వెబ్సైట్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణం నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపిడిఓ లు హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారం పై శ్రద్ధ చూపండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**గ్రీవెన్స్ ఫిర్యాదుల పై వివిధ విభాగాల వారిగా సమీక్ష**

**అధికారులు క్షేత్రస్థాయిలో**

**పరిశీలించాకే డాష్ బోర్డు నుండి తొలగించాలి**

వరంగల్ టౌన్, జూలై 14, మేజర్ న్యూస్ సూర్య: కౌన్సిల్ లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారం పై శ్రద్ధ చూపాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం అనంతరం నిర్వహించిన గ్రీవెన్స్ ఫిర్యాదుల సమీక్ష పై నిర్వహించిన సమావేశంలో కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు వివిధ సమస్యల నిమిత్తం అధికారులకు ఫోన్ చేసే క్రమంలో అధికారులు స్పందించాలని, ఇటీవల శానిటేషన్ టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ విభాగాలలో బదిలీలు జరిగిన క్రమంలో అంతర్జాలంలో అట్టి సమాచారాన్ని సవరించాలని, గ్రీవెన్స్ కు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంలో అట్టి సమస్య గురించి క్షేత్రస్థాయిలో అధికారులు సందర్శించి పరిశీలన చేసి పరిష్కరించిన తర్వాతనే డాష్ బోర్డు నుండి తొలగించాలని తెలిపారు. సెల్ఫ్ అసెస్మెంట్ లు మ్యుటేషన్ లకు సంబంధించి కనీసం 5 శాతం క్షేత్ర స్థాయి లో తనిఖీలు చేయాలని అన్నారు. ఈ సందర్భం గా టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ శానిటేషన్ మలేరియా విభాగాలకు సంబంధించి గత ప్రజావాణి కార్యక్రమం లో స్వీకరించిన ఫిర్యాదులు ఎంతవరకు పరిష్కారం అయ్యాయి ఎందుకు చేయలేకపోయారు అనే విషయాలను అడిగి తెలుసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు పన్నుల అధికారి రామకృష్ణ ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్, రవీందర్, రాడేకర్ ,హెచ్ ఓ లు రమేష్ ,లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ,ఎం హెచ్ ఓ డా.రాజేష్ ,హెచ్ ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు పట్టించుకోకపోవడంతో
# గ్రామాలలో జోరుగా మొరం తవ్వకాలు

### చర్లపల్లి గ్రామంలోని ఈదులకుంటలో అక్రమ మొరం తవ్వకాలు
### జెసిబిలతో తవ్వకాలు చేపడుతూ
### ట్రాక్టర్ ద్వారా అక్రమ రవాణా



నడికుడ జులై 14 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం వివిధ గ్రా మాల్లో జెసిబి ల ద్వారా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు పొంద కుండానే చెరువులలో మొరం తవ్వకాలు చేపడుతూ ట్రాక్టర్ ద్వారా నాణ్యమైన మొరంను గ్రామాల్లో అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. చెరువులలో అక్రమ మొరం తవ్వకాల విషయం అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణ వినవస్తున్నాయి. నడికుడ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జెసిబిల ద్వారా చెరువులో లోతుగా తవ్వకాలు చేపట్టడం నాణ్యమైన మొరము ఉన్న ప్రాంతంలో గుంతలుగా తవ్వకాలు చేపట్టడంతో రాబోవు కాలంలో వర్షాలు పడి సమృద్ధిగా వర్షాలు కురిచినట్లయితే వచ్చే నీరు ఆ గుంతల్లో చేరి ప్రమాదాలు జరుగుతాయని పలువురు ఆరోపిస్తున్నారు. సోమవారం చర్లపల్లి గ్రామంలోని ఈదులకుంట వద్ద తవ్వకాలు చేపట్టడంతో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాజు ఇతర రైతులతో కలిసి తవ్వకాలు చేపట్టవద్దని స్పష్టం చేయడంతో గొడవ జరిగినట్టు చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అభివృద్ధి పనుల కోసం మరొక తవ్వకాలు చేపట్టాలంటే ఆ చెరువులో ఇంతకుముందు ఉపాధి హామీ పథకాలు కింద కూలీలకు పనులు చేపట్టడం ఉండే ప్రదేశం కాకుండా ఉండాలని నిబంధన ఉంది. అధికారుల నుంచి అనుమతులు తీసుకున్న తర్వాత మొరం తవ్వకాలు చేపట్టాలని సమాచారం.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు మొరం తరలింపు పేరా ప్రచారం చేసుకుంటూ ఇందిరమ్మ ఇళ్లకు కాకుండా ఇతర అవసరాల కోసం మనం తవ్వకాలు చేపడుతున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామంలోని ఈదులకుంట చెరువులో అక్రమంగా మొరము తవ్వకాలు చేపడుతున్నట్లు స్థానిక తహసిల్దార్ ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

### చెరువుల లో మొరం తవ్వకాలకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదు: తహసిల్దార్ రాణి

నడికుడ మండలంలో చర్లపల్లి గ్రామంలో జరుగుతున్న మొరం తవ్వకాలకు తాను ఎలాంటి అనుమతి ఇవ్వలేదని నడికుడ తహసిల్దార్ రాణి స్పష్టం చేశారు. గ్రామస్తులు తనకు ఫిర్యాదు చేశారని ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వారి దృష్టికి తీసుకుని వస్తానని రైతులతో చెప్పానని అన్నారు.



## కలెక్టర్, ఎస్పీగారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి



ములుగు ప్రతినిధి జూలై 14మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, ఎస్పీ శబరీష్ , డీఎస్పీ రవీందర్ ను ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ సెద సారంగం,గోవిందరావుపేట మండల సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, రసపుత్ సీతారాంనాయక్, కొమరం బాలయ్య,లక్కీ వెంకన్న, ముక్తి రామస్వామి,చెర్ప పగడయ్య,పాలకుర్తి సమ్మయ్య, అర్రెం వెంకన్న,ఆలోత్ దేవ్ సింగ్, పెద్ది రాజ్ కుమార్,పోరిక ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా నల్లాల సర్వే చేపట్టండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
### ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో నల్లాల సర్వే నిర్వహణ పై సమావేశం
### సర్వే కోసం 11 బృందాలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వుల జారీ



వరంగల్ టౌన్, జూలై 14, మేజర్ న్యూస్ సూర్య : పారదర్శకంగా నల్లాల సర్వే చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ ,రెవెన్యూ అధికారులతో నల్లాల సర్వే నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నల్లా లకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి నగరవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 70 వేల వరకు నల్లా కనెక్షన్ లు సమసాత్మకం గా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో ప్రధానం గా 4 కేటగిరి లకు చెందిన అనధికారిక నల్లా కనెక్షన్ల గుర్తింపు, డబుల్ నల్లాల గుర్తింపు, బల్క్ వాటర్ వినియోగిస్తున్న వారిని గుర్తించడం, సి ఏ ఎన్ నంబర్లు లేని నల్లాల గుర్తింపు కు సంబంధించి అసిస్టెంట్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో బిల్ కలెక్టర్లు వార్డు ఆఫీసర్లతో 11 బృందాలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగిందని అన్నారు. ఆయా బృందాల వారి గ్రూప్ లకు చెందిన ఏఈ ల ఆధ్వర్యం లో సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ఒక్కో ఏఈ సుమారు 2- 3 వేల గృహాలను క్షేత్ర స్థాయి లో సమగ్ర నల్లాలకు చెందిన సర్వే చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సర్వే పూర్తయితే నల్లా లకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కావడం తో పాటు నల్లా లకు చెందిన గ్రీవెన్స్ ఫిర్యాదుల సంఖ్య గణనీయం గా తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయి లో వార్డు అధికారులు బిల్ కలెక్టర్ లు నిబద్ధతతో సర్వే చేపట్టాలని, అనుమానాలు ఉంటే సంబంధిత ఏఈ ల ద్వారా నివృతి చేసుకుంటూ వాస్తవ సమాచారం నమోదుచేయాలని తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రోఫార్మా తయారు చేయాలని ఐ టి మేనేజర్ ను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ ఈ మహేందర్, పన్నుల అధికారి రామకృష్ణ, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఈ ఈ మాధవి లత, ఏ ఈ లు, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న జోలికి వస్తే ఖబర్ధర్

వర్ధన్నపేట జూలై 14 (మేజర్ న్యూస్ సూర్య) : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై హత్యయత్నం చేయడం పిరికి పందల చర్య అని ఆయన జోలికి వస్తే ఉరుకునేది లేదని తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు ఆకుల మనోజ్ బిసి ఐక్య వేదిక వ్యవస్థాపక నాయకులు పూజరి రాజులు హెచ్చరించారు. ఎమ్మెల్సీ మల్లన్నపై జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితకు సంబందించిన కొందరు వ్యక్తులు చేసిన హత్యయత్నానికి నిరసనగా సోమవాడా వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్లో తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించి కవిత దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిల తరుపున గళం ఎత్తి దశ మదాలను నుండి అణిచివేతను. దొపిడి విదానాన్ని నిరంతరం ప్రజలకు వివరిస్తు వారిలో చైతన్యం నింపుతున్న తీన్మార్ మల్లన్నపై దాడి చేయడమంటే బిసిలపై దాడి చేయడమే అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న సిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని గురించి రిజర్వేషన్లు తగ్గించినప్పటికి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి నాగర్జున. ఆవుల ప్రవీణ్, నోముల గౌరవ్, గాడిపెల్లి యాకన్న, నవీన్, గాండ్ల రమేష్, మామిండ్ల చెన్నయ్య, బూర అశోక్, మడత ప్రశాంత్, భూమ అజయ్, సమ్మెట రాజు, తదితరులు పాల్గోన్నారు.



## ప్రభుత్వ భూమిని ఆక్రమించి దున్నిన వారిపై చర్యలు తప్పవు
## తహసిల్దార్ వెంకటేశ్వర్లు





స్టేషన్ ఘనపూర్, జులై 14,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ భూముని కబ్జా చేసి దున్నిన వారిపై చట్టపరమైన చర్యలుంటాయని తహసీల్దార్ వెంకటేశ్వర్లు సోమవారం హెచ్చరిం చారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి పరిధిలోని శివునిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 46 లోగల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేశారని స్దానికుడు బూర్ల విష్ణు మూర్తి గతంలో సీఎం కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన సీఎం రెవెన్యూ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ మేరకు స్థానిక ఆర్డీవో డిఎస్ వెంకన్న,తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఆర్ఐ సతీష్ పై సర్వే నెంబర్ లో గల 1 ఎకరం 30 గుంటల భూమిని స్వాధీన పరుచుకుని గత నెల 30 న హద్దులు నిర్ణయించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.కానీ కొంత మంది వ్యక్తులు ఇటీవల అభూమి ఆక్రమణ చేసి దున్నడం జరిగింది.ఈ విషయంపై తహసిల్దార్ ను వివరణ కోరగా పై సర్వే నెంబర్ లోని భూమి ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని అభూమిని ఆక్రమించి దున్నిన వారిపై తప్పనిసరి చట్టపర చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వివరణ ఇచ్చారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## విద్యార్థులకు స్పోర్ట్స్ షూస్ పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు

మహాదేవపూర్ జూలై 14 మేజర్ న్యూస్ సూర్య:ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మహదేవ్ పూర్ మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో గివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సౌజన్యంతో పాఠశాలల విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో అటవీ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం 650 మంది విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల షూస్, స్పోరట్స్ షూస్ లను పంపిణీ చేశారు. ఖేల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ కు ప్రాతినిధ్యం వహిస్తూ గ్రామీణ స్థాయి నుండి పాఠశాలలను బలోపేతం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించారని, ప్రతి నియోజక వర్గానికి మోడల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెస్ లను నిర్మిస్తున్నారని, టీచర్ల కొరత లేకుండా నోటిఫికేషన్ వేసి టీచర్ పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ లు , పుస్తకాలు అందిస్తూ నూతన డైట్ మెనూ ను తీసుకు వచ్చి నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికే నియోజక వర్గం లోని పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లను పంపిణీ చేశామని తెలిపారు. మహదేవ్ పూర్ ప్రభుత్వ పాఠశాలకు మంచి చరిత్ర కలిగి ఉందని ఈ పాఠశాల ఒక పైలెట్ ప్రాజెక్ట్ గా



తీసుకుని సి.ఎస్.ఆర్ నిధులు సుమారు 15 కోట్లతో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. మహదేవ్ పూర్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి మెరుగైన విద్యను అందిస్తున్నారని అభినందించారు. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాల నుండి సుమారు 245 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం గొప్ప విషయం అని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చాలా చురుకుగా విద్యను అభ్యసిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థుల సౌకర్యార్థం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అంతేకాకుండా బాలికల కోసం మొట్టమొదటి సారిగా మహా దేవ్ పూర్ పాఠశాలలో సానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్,అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ,విద్యాశాఖ అధికారి రాజేందర్, గివ్ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## కరకళ్ళ దారిని కబ్జా నుండి కాపాడండి

### తహసీల్దార్ కు వినతిని అందజేసిన రైతులు, పశువుల కాపరులు



మల్హార్, జూలై 14 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఎర్రమట్టి గడ్డల మూల మలుపు నుండి కరకళ్ళ సదరు వరకు వందలాది ఏళ్లుగా ఉన్న దారిని కొందరు వ్యక్తులు కబ్జా చేశారని అట్టి దారిని కబ్జా నుండి కాపాడాలని సోమవారం మండల కేంద్రమైన తాడిచర్ల లోని రైతులు, పశువుల కాపరులు మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ రహదారి నుంచి రైతులు తమ పంట పొలాలకు వెళ్లాలన్న పశువుల మేతకు వెళ్లాలన్న గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కబ్జాకు గురైన రహదారిని కాపాడాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలం ఐలయ్య, తిరుపతి, మేరుగు కొము రయ్య, గాదనవేన రాజయ్య, శేరాలు, ఇప్పకాయల బాపు, సత్యనారా యణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 14, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే వివిధ సంక్షేమ పథకాల అమలులో జిల్లా అధికారులు పూర్తిగా భాగస్వామ్యమై అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలను అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం వివిధ అంశాల పైన శాఖల వారీగా జిల్లాస్థాయి అధికారులతో కలెక్టర్ రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ≠ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో జరిగే ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరిగేలా మండల స్పెషల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.అలాగే రేషన్ కారడ్స్ పంపిణి ప్రక్రియ సజావుగా జరగాలని,ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకూడదన్నారు.ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ వేగవంతం కావాలని,తక్కువ ఖర్చు తో నిర్మిస్తున్న ఇంకుడు గుంత నిర్మాణల లక్ష్యం చేరుకున్నామని తెలిపారు. ఇంకనూ అవసరం ఉన్న చోట ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం చాలా గ్రాండ్ గా జరగాలని నియోజకవర్గ స్థాయి లో వి ఐ పి ప్లాంటేషన్ కు కసరత్తు పూర్తి కావాలన్నారు .మన జిల్లా లో సరిపడ యూరియ ఉన్నదని ఎక్కడ కూడా కొరత అనే సమస్య రావద్దన్నారు. టిబి ముక్త్ భారత్ అభియాన్కార్యక్రమం పక్కాగా జరగాలని, సీజనల్ వ్యాధులు రాకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.రెవెన్యూ శాఖకు సంబంధించి భూ భారతి సదస్సు లో



వచ్చిన దరఖాస్తుల క్షేత్ర స్థాయి విచారణ పూర్తి కావాలన్నారు. విద్య శాఖ కు సంబందించి 10 వ తరగతి అయిపోయిన ప్రతీ విద్యార్థి ఇంటర్ లో చేరే విధంగా చూడాలన్నారు. ప్రతీ బుధవారం అంగన్వాడి కేంద్రాలను, ప్రతీ శుక్రవారం మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును మండల స్పెషల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతీ శాఖకు సంబందించిన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు వారి వారి బాధ్యత లను, విధులను సజావుగా నిర్వర్తిస్తు జిల్లా కి మంచి పేరు తెచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. రివ్యూ లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఆర్డీవోలు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య శిక్షణ నిరాదరణ మహిళలకు ఆర్థిక ఉపయోగం

### కార్యదర్శి క్షమాదేశ్ పాండే

వరంగల్ లీగల్: జులై 14: మేజర్ న్యూస్ (సూర్య) నిరాదరణ గురైన మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ ఆర్థిక పురోగతికి ఎంతో ఉపయోగపడుతుందని హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి క్షేమ దేశ్ పాండే అన్నారు. సోమవారం వరంగల్ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో రుద్రమదేవి మహిళా మండలి ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన నిరుపేద మహిళలకు మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన క్షమాదేష్ పాండే మాట్లాడుతూ సమాజంలో అనేక వర్గాల్లో విద్యా, ఉపాధి, ఉద్యోగ ,అవకాశాలు చాలా చాలా మట్టుకు లేవని దాని ద్వారా కుటుంబ పోషణ ,వారి అభివృద్ధి అనేది కష్టతరంగా మారిందని కాబట్టి నిరాదరణ గురైన మహిళలకు, నిరుపేద మహిళలకు ఇటువంటి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వం, ఇతర సంస్థల సహకారంతో అందించి వారి ఆర్థిక పురోగతికి ఎంతగానో సహకారం అందించే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా రానున్న రోజులలో ఈ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు న్యాయ సేవా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.అనంతరంహనుమకొండ సీనియర్ సిటిజెన్స్ ట్రిబ్యునల్ మెంబర్ డాక్టర్ అనిత రెడ్డి మాట్లాడుతూ వివిధ కారణాల వలన మహిళలు అనేక రంగాలలో వెనుకబడి ఉన్నారని,




మహిళలకు తగిన నైపుణ్య శిక్షణలు అందించినట్లయితే వారు కుటుంబ పోషణతోపాటు దేశ అభివృద్ధిలో భాగస్వాములుగాఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన సభ్యులకు మగ్గం శిక్షణ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, మగ్గం ట్రైనర్ లత, రుద్రమదేవి మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. అరుణ, కోఆర్డినేటర్స్ రాధిక, ఈశ్వర్ తదితరులతోపాటు 30 మంది నిరుపేద మహిళలు పాల్గొన్నారు.

## మృతి చెందిన స్నేహితునికి ఆర్థిక సాయం



చిట్యాల, జూలై 14 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన కనకం తిరుపతి అనారోగ్యంతో మృతి చెందగా తోటి మిత్రులు కుటుంబాన్ని పరామర్శించారు. మృతి చెందిన తిరుపతి స్నేహితులు విరాళాల సేకరించి కుటుంబ సభ్యులకు 23వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తౌటం రాజు, ఆరేపల్లి రాజ్ కుమార్, కనుమరుగుల శంకర్, జన్న నరేష్, ఏకు కిషన్, మహేష్, చింతల రాజేందర్, కుమ్మరి రాజు, కొరి కుమార్, బొచ్చు రాజు, మాస్ కుమార్, పుల్ల శైలేందర్, కొయ్యాడ రాజు, పింగళి శ్రీకాంత్, బుర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు

### సమస్యల పరిష్కారానికై వినియోగదారులు వినియోగించుకోవాలి

మల్హర్, జూలై 14 మేజర్ న్యూస్ సూర్య : పలిమెల మండలంలోని సర్వాయి పేట సబ్స్టేషన్ ఆవరణలో నేడు మంగళవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టును మల్హర్ మండల వినియోగదారులు వినియోగించుకోవాలని కాటారం ఏ డి ఈ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక చైర్మన్ ఎన్వీ వేణుగోపాలచారితో పాటు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు మార్చడం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపు, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు,అదనపు లోడ్ క్రమబద్ధీకరణ తదితర సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు రాత పూర్వకంగా ఫిర్యాదులు ఇవ్వొచ్చని తెలిపారు. ఫిర్యాదుల స్వీకరణ ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని వివరించారు.



## పాముసూరులో వన మహోత్సవ కార్యక్రమం

స్టేషన్ ఘనపూర్,జులై 14,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పాముసూరు గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో హరితహారంలో బాగంగా 1వ2వ అంగన్వాడీ కేంద్రాల అంగన్వాడీ టీచర్లు కె. సుజాత,ఎన్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు రఘుప్రసాద్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను కాపాడితే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది,గ్రామ పెద్దలు,గర్భిణీలు, తల్లులు,పిల్లలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు బస్టాండ్ కు మహర్దశ

### ప్రయాణికులకు తప్పనున్న అవస్థలు

### 1-01 గుంటల్లో తాత్కాలిక బస్టాండ్ పనులు

ములుగు టౌన్, జులై 14, (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పడనున్న బస్టాండ్ నిర్మాణ పనులతో ములుగుకు మహర్దశ పట్టనున్నది. ఎట్టకేలకు మంత్రి సీతక్క నేతృత్వంలో ములుగు జిల్లా అభివృద్ధి కి బాటలు పడనున్నాయి. ములుగు లో గత కొన్నేళ్లుగా ములుగు బస్టాండ్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోక ములుగు ప్రాంత వాసులు అనేక పాట్లు పడ్డారు. గతంలో ఈ ప్రాంతానికి చెందిన సీతక్క రెండు సార్లు ఎమ్మెల్యే గా పని చేసినప్పటికీ ప్రతి పక్ష ఎమ్మెల్యే గా ఉండటంతో ప్రభుత్వం అధికారం లో లేక సాధ్యమైనంత వరకు అభివృద్ధి పనులు చేశారు. సీతక్క తిరిగి మూడో సారి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వం లో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గా అవకాశం దక్కడంతో ఈ సారి ఎలాగైనా ములుగు నియోజక వర్గంలో అభివృద్ధి పెద్ద మొత్తంలో చేయాలని దృఢ సంకల్పంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ములుగు నియోజక వర్గంలో నీ గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతి పదికన చెపిస్తున్నారు. 1-01 గుంటల్లో తాత్కాలికంగా బస్టాండ్ పనులు ములుగు జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో కొత్త బస్టాండ్ నిర్మాణానికి ప్రభుత్వం నుండి అనుమతులు రావడంతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పాత బస్టాండ్



0-32 గుంటలు ఉండగా అక్కడ ఉన్న స్థలాన్ని సేకరించి బస్టాండ్ నమూనా ఇప్పటికే తయారు చేసి పనులు కొనసాగిస్తున్నారు. పాత బస్టాండ్ లో ఉన్న షాపు లకు ఇప్పటికే నోటీసులు జారి చేయడంతో వాటిని ఖాళీ చేయించి పనులను చేయించడంలో అధికారులు నిమగ్నం అయి ఉన్నారు. అయితే



పాత బస్టాండ్ సమీపంలో పోచమ్మ గుడి ఉండగా తొలుత కొన్ని హిందూ సంఘాలు పోచమ్మ దేవత గుడిని తీసి వేయొద్దని ఆందోళన చేశారు. ఆ తరువాత ఎట్టకేలకు పోచమ్మ గుడి తీసి వేయకుండా అధికారులు ప్రతిపాదనలు రూపొందించడంతో సమస్య సద్దు మనిగింది. 1-01 గుంటల్లో తాత్కాలికంగా బస్టాండ్ ములుగు పాత బస్టాండ్ ఎట్టకేలకు అభివృద్ధికి నోచుకోవడంతో తాత్కాలికంగా ములుగు లోని బ్రిలియంట్ స్కూల్ పక్కన సర్వే నెంబర్ 409లో ఎండోమెంట్ స్థలంలో 1-01 గుంటలు అధికారులు సేకరించినట్లు తెలిసింది. తాత్కాలిక బస్టాండ్ వద్ద ఇప్పటికే షెడ్, మరుగు దొడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ములుగు జిల్లాకు చెందిన కాంట్రాక్టర్ పాత బస్టాండ్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది

# అవసరం మేరకే ఎరువులు వాడాలి



**యూరియా నిరంతర సరఫరా ఉంటుంది - ఆందోళన వద్దు**

**గీసుగొండ ఏవో - హరిప్రసాద్ బాబు**

**గీసుగొండ మండలంలో డాట్ సెంటర్ శాస్త్రవేత్త ల పంటల పరిశీలన**

**రైతులకు పలు సూచనలు చేసిన**

**కోఆర్డినేటర్ డా. నాగభూషణం బృందం**

గీసుగొండ జులై 14 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఏరువాక సాగుబడి రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొని వానాకాలంలో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏవో హరిప్రసాద్ బాబు మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని, అవసరానికి మించి ఒకేసారి కొనుగోలు చేస్తే కృత్రిమంగా కొరత ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.నిరంతరం ఎరువుల సరఫరా కొనసాగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఈ నెలకు సరిపడా బ్యాగులు మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు.అదేవిధంగా నానో ఉత్పత్తులు అయిన యూరియా,డిఏపి లను ఏ విధంగా వినియోగించాలో దాని వల్ల ప్రయోజనాలు ఏమిటో రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం చాడ కొమరారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సోయాబీన్ పంటపై డ్రోన్ ద్వారా ద్రవరూప ఎరువులను పిచికారి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,ఏఈఓ రజిని,గ్రామ కార్యదర్శి రైతులు పాల్గొన్నారు .అనంతరం డాట్ సెంటర్ నుండి వచ్చిన శాస్త్రవేత్తల బృందం కొనయమాకులలో వివిధ పంటలను పరిశీలించి రైతుల సాగు వివరాలను, ప్రస్తుతం ఉన్న చీడపీడల గురించి అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. పత్తిలో బెట్ట పరిస్థితిలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉందని దీనికోసం కాండానికి బొట్టు పెట్టే పద్ధతిని పాటించి సమర్థవంతంగా వాటిని అరికట్టవచ్చన్నారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును రైతులు శాస్త్రవేత్తలకు చూపించగా స్పినెటోరాం (11.7%) 0.5 మి.లీ లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ (5%) 0.4 గ్రా లేదా క్లోరాన్త్రానిలిప్రోల్ (18.5%) 0.3 మి.లీ / లీటర్ నీటికి కలిపి సుడిలో స్ప్రే చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డా.నాగభూషణం, శాస్త్రవేత్తలు డా.విజయభాస్కర్,డా. విశ్వతేజ కొనాయమాకుల రైతులు పాల్గొన్నారు.



## గుండె పోటుతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



చిట్యాల, జూలై 14 మేజర్ న్యూస్: మండల కేంద్ర శివారు వెంకట్రావ్ పల్లి (సి) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ క్రియాశీలక కార్యకర్త కనకం తిరుపతి చికిత్స పొందుతూ వరంగల్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం తిరుపతి మృతదేహానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అనంతరం నైన్ పాక గ్రామంలో శ్రీపతి మొండయ్య, కాసర్ల మలమ్మ, దూత్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటస్వామి, గండ్ర వీరాభిమాని జావీద్ మాతృమూర్తి సుల్తాన్ బీ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ టిఆర్ఎస్ నాయకులు పిట్ట సురేష్ బాబు, కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, తౌటం నవీన్, పాండ్రాల వీరస్వామి, ఏరుకొండ రాజేందర్, బైరం భద్రయ్య, రాజు తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో ఎవరికీ లంచం ఇవ్వొద్దు

**కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజల సంక్షేమ ప్రభుత్వం**

**పేదింటి ఆడ బిడ్డల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత**

**అర్హులైన పేదలకు నేరుగా సంక్షేమ పథకాలు అందుతాయి**

**మాజీ ఉపముఖ్య మంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),జులై 14,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళులాగా ముందుకు తీసుకెళ్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.సోమవారం జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 20మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 20లక్షల 02వేల 320రూపాయల విలువగల చెక్కులను అలాగే 27మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 8లక్షల 34వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 47మంది లబ్ధిదారులకు 28లక్షల 36వేల 320రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఒక్క చిల్పూర్ మండలంలోనే ఇప్పటివరకు 288మంది లబ్ధిదారులకు సుమారు 2కోట్ల 88లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ వడ్డీలు కడుతూ పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తుందన్నారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని, ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వంగా, పేదవర్గాల ప్రభుత్వంగా పని చేస్తోందని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలోనే చిల్పూర్ మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంక్ నూతన బ్రాంచ్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపీడివో కార్యాలయాలను నిర్మించుకోబుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట దేవాలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు, తహసీల్దార్ సరస్వతి,మండలాధ్యక్షుడు గడ్డమీడి సురేష్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.







## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన బీసీ నాయకులు

కాటారం, జూలై 14, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి రాజకీయ ప్రాతినిధ్యానికి న్యాయం చేసినందుకు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కాటారం బీసీ సంఘం నాయకులు సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మంత్రి శ్రీధర్ బాబును కలిసి శాలువతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఎదుగుదలకు నిరంతరం శ్రమిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకుప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం గర్వకారణమని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోనే బీసీలకు సముచిత స్థానం కల్పించాలని, మున్నూరు కాపుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత శాసనసభలో శ్రీధర్ బాబు ప్రస్తావించినట్లు వారు తెలిపారు. ఆయన కృషి ఫలితంగా ఇప్పుడు అన్ని బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పడినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు పసుల మొగిలి, ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు కొట్టే శ్రీశైలం, కామిడి వెంకట్ రెడ్డి, బెల్లంకొండ రామన్న, దోమల రాజశేఖర్, పెండ్యాల సత్యనారాయణ, బొమ్మ సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరై నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



కన్నాయిగూడెం, జులై 14(మేజర్ న్యూస్ సూర్య )ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమరి లక్ష్మన్ బాబు మరియు ములుగు జిల్లా ఇం చార్జ్ బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు సోమవారం రోజున కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామానికి చెందిన బిళ్ళ మల్లయ్య మరియు దాస రి సమ్మయ్య ఇటీవలే మృతి చెందగా వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియ జేషి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, పూజరి కిషోర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య, తొంగళి రాంబాబు,అబ్బు వెంకటనర్స య్య, నరెడ్ల తిరుపతయ్య,అబ్బు వెంకటయ్య,మండల యువజన అధ్యక్షులు నరెడ్ల అశోక్, బీఆర్ఎస్వీ నాయకులు దుర్గం రాజకుమార్,జాడి రాజబాబు, ఆకుల నరేష్,కాటం రెడ్డి, సదనపు సందీప్, బిళ్ళ బుచ్చయ్య, బాబు, పాల్గొన్నారు.



# ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని

# ఏటూరునాగారం ఐటిడిఏ ముట్టడి

**పోడు భూములపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి**

**పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి**

**అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి**

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం**

**రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య**



ఏటూరునాగారం. జులై 14 మేజర్ న్యూస్ సూర్య: పోడు భూములపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని, హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలని , అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఎంపీడీవో కార్యాలయం నుండి ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాకు స్పందించిన ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా గిరిజన సంఘం నాయకులతో చర్చలు జరపడం జరిగింది. అనంతరం పిఓ గారు బయటకు వచ్చి వినతి పత్రం స్వీకరించి ప్రజలతో మాట్లాడారు పోడు భూముల కు సంబంధించి ఫారెస్ట్ దాడులు నివారించడానికి డి ఎఫ్ ఓ తో మాట్లాడతానని, హక్కు పత్రాలు ఉన్నవారికి గిరి జల వికాసం బోర్లు మంజూరు చేస్తామని, ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారి జాబితాను ఐటిడిఏ కోటాలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వలస ఆదివాసీలకు కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నామని కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తామని అన్నారు. గిరిజనులు ఇచ్చిన దరఖాస్తులన్నింటిని ప్రాసెస్ చేసి సమస్యల వారిగా పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఫారెస్ట్ అధికారులు పోడు సాగుదారులపై అక్రమ కేసులు పెడుతూ ప్రభుత్వ అధికారులను సైతం లెక్కచేయకుండా అక్రమ కేసులు బనాయిస్తూ ఫారెస్ట్ సాగుదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారిని నియంత్రించాల్సిన బాధ్యత రాష్ట్ర మంత్రి సీతక్క పై ఉందని అన్నారు. ఫారెస్ట్ అధికారులు తమ వైఖరిని మార్చుకోకపోతే గిరిజనుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా గిరిజన హక్కులను కాలరాస్తూ గిరిజనులను అడవి నుండి వెళ్లగొట్టడానికి ప్రభుత్వం జీవో నెంబర్ 49 తీసుకువచ్చిందని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3 ను వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. ఈ ధర్నాను అడ్డుకోవడానికి ప్రభుత్వం పోలీసులు అన్ని విధాలుగా ప్రయత్నించారని అయినా ప్రజలు వారి నిర్బంధాన్ని తట్టుకొని ధర్నాకు వచ్చారని అన్నారు. వలస ఆదివాసి గ్రామాలలో మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా త్రాగునీరు అందించాలని, రోడ్లు విద్యుత్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వారు కోరారు. రేషన్ కార్డులు కూడా ఇవ్వాలని అన్నారు. ఆదివాసులు సాగులో ఉన్న పోడు భూములకు అన్నిటికి పట్టాలు వెంటనే ఇవ్వాలని అన్నారు. అక్రమ పూడి పట్టాలు పొందిన వాటిని గుర్తించి వెంటనే రద్దు చేయాలని అన్నారు. వాజేడు మండలం మండపాక వద్ద ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న గుడిసె వాసులకు కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆలుబాక సీతారాంపురం మధ్యల మరియు వీరాపురం గ్రామానికి వెళ్లేందుకు వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలి. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి చిరంజీవి, గొంది రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్, పూణేమ్ నగేష్ కురుసం చిరంజీవి, ఉకే ప్రభాకర్, కోరం చిరంజీవి, కురుసం శాంతకుమారి ,ఇరప శ్రీను, అల్లం అశోక్, తోలెం కృష్ణయ్య, కొట్టె కృష్ణారావు, కారం నాగేశ్వరరావు, పాయం కుమారి. మడావి విజయ్, మడకం రాజు, తదితర సుమారు 3000 మంది గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గ్రామలలో సమస్యలు ఉంటే సమాచారం అందించండి

**గ్రామస్తులు సహకరించండి అభివృద్ధి పథంలో గ్రామాలను నడిపించండి**

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు సీతక్క దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించుకుందాం**



ఏటూరునాగారం, జులై 14,( మేజర్ న్యూస్ సూర్య ): సోమవారం,ఎక్కల గ్రామస్థులతో సమావేశం లో గ్రామ సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు. గ్రామస్తులను గ్రామంలో ఉన్న, సమ స్యలను అడిగి తెలుసుకున్నాక గ్రామస్తుల ముందే సంబంధిత అధికా రులతో ఎమ్మార్వో, ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ తో, కరెంట్ ఏ ఈ తో గ్రామపంచాయతీ కార్యదర్శి తో వారు మాట్లాడినారు.అధికారులు స్పందించి అట్టి సమస్యలను పై ఉన్నతాధికారులకు కూడా తెలియజేసి వెంటనే పరిష్కరిస్తామని హామీ అన్నారు.మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు,జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య మండలపార్టీ ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య ప్రజలతో మాట్లాడుతూ ప్రజల వెంటే కాంగ్రెస్ పార్టీ ఉంటుందని,ఏ సమస్య అయినా మాకు పోన్ ద్వారా తెలియజేస్తే వెంటనే స్పందిస్తామని మంత్రి సీతక్క సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని ఉంటామని, పండగ అయిన పాప్పం అయినా మంచి అయినా చెడు అయినా తెలియజేయాలని అందులో కాంగ్రెస్ పార్టీ భాగస్వా ములు అవుతారని అన్నారు.ఇక అప్పుడే ప్రజలకు మధ్య నాయకులకు మధ్య సంబంధాలు ఏర్పడి గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి



## అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలని నిరసన

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

టేకుమట్ల జూలై 14 మేజర్ న్యూస్ సూర్య : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలని ధర్నా రాస్తారోకో నిరసన కార్యక్రమం కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై మాట్లాడారు అధికార పార్టీ నాయకులు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారని, భూపాలపల్లి నియోజకవర్గం నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతున్న సంబంధిత రెవెన్యూ, పోలీస్ సిబ్బంది చూసి చూడనట్టుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం టేకుమట్ల మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్





లో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ మాజీ జెడ్పి చైర్ పర్సన్, భూపాలపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై మాట్లాడుతూ. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు అర్థం చేయిస్తూ, బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త సైనికుల వలె పని చేయాలని, అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను, వారు చేస్తున్న అక్రమ దందాలను స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రసారం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య, సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్, వెంకటరావుపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పంట పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

### కారులో భారీగా మద్యం కాటన్ లు లభ్యం



కాళేశ్వరం జులై 14 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో అంతర్రాష్ట్ర వంతెన వద్ద 353 వ జాతీయ రహదారి నుండి 150 మీటర్ల దూరంలో కారు అదుపుతప్పి పత్తి చేనులో ఎగిరి పడింది కారులో మహారాష్ట్ర నుండి తెలంగాణ కు తరలిస్తున్న దేశి దారి మద్యం కాటన్ లు లభ్యమయ్యాయి. స్థానికులు మద్యం బాటిల్లను తీసుకువెళ్లారు. మహారాష్ట్ర నుండి తెలంగాణకు అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు గుర్తించారు.



## దేవాలయల హుండీ దొంగ ఆరెస్ట్

ఏటూరునాగారం. జులై 14 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం సాయిబాబా ఆలయం, రామన్నగూడెం శివాలయం లో హుండీ లు దొంగతనం చేసిన వ్యక్తిని సోమవారం రోజున ఏటూరునాగారం పోలిసులు ఆరెస్ట్ చేయడం జరిగింది. నిఘా నేత్రాల ద్వారా ఆలయంలో హుండీ దొంగతనం చేసి నగదు అపహరించిన వ్యక్తి ని గుర్తించడం జరిగింది. సోమవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రధాన రహదారి పై వాహన తనికీలు నిర్వహింస్తుడగా ఆదే సమయంలో ఆటు వైపు నుండి వస్తున్న వ్యక్తి పోలిసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలిసులు అతని పట్టుకుని విచారించగా ఏటూరునాగారం, రామన్నగూడెం ఆలయంలో దొంగతనం చేసిన వ్యక్తి పట్టుబడిన వ్యక్తి అని పోలిసుల విచారణలో వెల్లడింది. పట్టుబడిన వ్యక్తి చేలా సందీప్ ఖి/గా నర్సయ్య, వయస్సు 33 సం. లు వీరపూర్ గ్రామం తాడ్వాయి మండలం గుర్తించడం జరిగింది. పట్టుబడిన వ్యక్తి వద్ద నుండి 1100 రూపాయాలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సీఐ అనుములు శ్రీనివాస్, ఏటూరు నాగారం ఏస్ఐ ఏన్.రాజ్ కూమార్, కానిస్టేబుల్ సదానందం, హరిష్ తదితర పోలిస్ సిబ్బంది పాల్గోన్నారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి కమిటీ ఎన్నిక



కాటారం, జూలై 14, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కాటారం మండల కమిటీని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా గోవు రవీందర్ , ఉపాధ్యక్షుడిగా దడిగల సత్యం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంతెన చిరంజీవి మాట్లాడుతూ ఈనెల 25న భూపాలపల్లి లో మందకృష్ణ మాదిగ నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ వికలాంగుల సమస్యలతో పాటు పెన్షన్ అందరికీ అందేలా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు దుర్గం శంకరయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కే సారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన ఇసుకకు నేడు వేలం పాట



చిట్యాల, జూలై 14 మేజర్ న్యూస్: అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపులకు నేడు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వేలం పాటలు నిర్వహించినట్లు తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్ తెలిపారు. మండలములో కాల్వపల్లి గ్రామంలోని 8 ప్రాంతాలలో అక్రమంగా నిల్వ ఉంచిన 880 క్యూబిక్ మీటర్ల ఇసుక స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.సీజ్ చేసిన డంపులకు సంబంధించి ఇసుక వేలం రేపు సాయంత్రం నాలుగు గంటలకు తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తారని చెప్పారు. ఆసక్తి గల సభ్యులు రూ. 2వేల నగదు చెల్లించి రసీదు పొంది వేలంలో పాల్గొనాలని తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్ సూచించారు.

## జనగామ పట్టణంలో స్కూల్ కాలేజ్ ఆలయాల వద్ద బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలి





జనగామ జిల్లా ప్రతినిధి. జులై 14(సూర్య):- జనగామలో గ్రీవెన్స్ సెల్ లో జనగామ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించిన జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ మాట్లాడుతూ జనగామ పట్టణంలో రాత్రి సమయాలలో ఉదయం తెల్లవారుజామున కూడా బెల్ట్ షాపులు స్కూలు కాలేజీలు ఆలయాల వద్ద తాగడానికి వచ్చిన మందుబాబులు పక్కా ఇంటి వారికి డిస్ట్రబ్ చేస్తున్నారు ఇప్పుడున్న యువత కూడా అడ్డు అదుపు లేకుండా రాత్రింబగళ్లు తాగుతూ రోడ్లమీద తిరుగుతున్నారు అన్ని వార్డులలో మద్యం బెల్ట్ షాపులు 24 గంటలు బెల్ట్ షాప్ లో పై గౌరవ ఎక్సైంజ్ అధికారులు జిల్లా కలెక్టర్ విషయంపై దృష్టి కేంద్రీకరించి బెల్టు షాపులు నియంత్రించాలని కోరారు ఈ కార్యక్రమంలో గండి నాగరాజు దుబ్బాక వీరస్వామి, వంగ భీమ్ రాజ్ ,పండుగ నరేష్ ,మద్దెల కార్తీక్, తదితరులు పాల్గొని వినతి పత్రం ఇచ్చి సమస్యను విన్నవించారు.

## మనసున్న మారాజు చిలువేరు సమ్మయ్య గౌడ్..
## శ్రీనివాస్ పార్థీవదేహాన్ని సందర్శించిన సమ్మి గౌడ్..
## దహన సంస్కారాలకు రూ.5 వేల ఆర్థిక చేయూత..



కేసముద్రం,జూలై 14: కేసముద్రం మున్సిపల్ పరిధిలోని అమీనాపురం గ్రామం హనుమంతరావు కాలనీ కి చెందిన బోశెట్టి శ్రీనివాస్ అనే చిరు వ్యాపారి గుండెపోటుతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో మృతుని దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు విషయాన్ని సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళుల ర్పించారు.మృతుని భార్య నర్సమ్మ, కుమారులు అశోక్,హరి లను ఓదార్చి ధైర్యం చెప్పారు.మృతుడి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని హామీ ఇవ్వడంతో పాటు దహన సంస్కారాలకు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు..ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతుగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృ త్వానికి కాలనీ వాసులు సమ్మిగౌడ్ ను మనసున్న మారాజు అని కొనియాడారు.సమ్మిగౌడ్ తో పాటు ఎర్రం శెట్టి అశోక్,ఎండి పాషా, నరేష్,సాంబ, ఇమ్రాన్, సురేష్,పవన్,వెంకట్, మహేష్,గణేష్,రంజిత్, శ్రీకాంత్,రమేష్,శేఖర్, దేవా,హరి సింగ్,సన్నీ, శ్రీకాంత్,నాగరాజు,సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపేరుతో మొక్కనాటి అమ్మలా చూసుకోవాలి





## ప్రిన్సిపల్ ఉపేందర్ రావ్
## అమ్మలతో కలిసిమొక్కలునాటినవిద్యార్థులు

నెల్లికుదురు జులై14 మేజర్ న్యూస్(సూర్య) అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొనిప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు మా కే నామ్ సే ఏక్ పేడ్ లగావోఅమ్మ ప్రేమతో ఒక మొక్క కార్యక్రమాన్ని ప్రారంభించామని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ ఉపేందర్ రావ్ ఆధ్వర్యంలోవిద్యార్థులతల్లులతో మొక్కలు నాటించికార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూపర్యావరణాన్ని పరిరక్షించే క్రమంలోమొక్కలు నాటడం అత్యుత్తమమైన పరిష్కారంఅనిఅన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే మొక్కలు నాటడం,వాటి సంరక్షణ చూసుకోవడం వంటివి అలవర్చుకొనిభవిష్యత్తులో పర్యావరణానికి హాని కలగకుండాచూసుకోవడంలో బాధ్యత వహిస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి నూరుద్దీన్, రాంనర్సయ్య, సతీష్,సిహెచ్ జ్యోతి,నాగ మోహన్ రావు,ఎల్ యుగంధర్,కరుణశ్రీ,పి యుగంధర్, కుటుంబరావు, సక్రం,కవిత,అబ్దుల్ నబీ,నవీన్ కుమార్,షహనాజ్, లక్ష్మణ్ సింగ్,అంజుమ్ సుల్తానా,పి ఈ టి కొమురయ్య,9వ తరగతి బి సెక్షన్ విద్యార్థి సింగరం దీక్షిత్ తల్లిదండ్రులు స్వర్ణలత నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గా మబ్బు ఉదయ్



దేవరుప్పుల జూలై 14 మేజర్ న్యూస్ (సూర్య):బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి నీర్మాల రత్నం పాల్గొని పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా దేవరుప్పుల మండలానికి చెందిన మబ్బు ఉదయ్ ని నియమించినట్లు తెలిపారు. నూతనంగా బీఎస్పీ పార్టీలో చేరిన పలువురు నాయకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బహుజన సమాజాన్ని నిర్మించే వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల కోసం ఏ రాజకీయ పార్టీలు కూడా పనిచేయని కేవలం బీఎస్పీ మాత్రమే పనిచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన బీఎస్పీ పార్టీ పాలకుర్తి అసెంబ్లీ నియోకవర్గ ఇంచార్జ్ మబ్బు ఉదయ్ మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సహకరించిన రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు అసెంబ్లీ కమిటీ సభ్యులు వివిధ మండలాల అధ్యక్షులకు ముఖ్య నాయకులకు ఉద్యమాభి వందనాలు తెలియచేస్తూ పాలకుర్తి నియోజకవర్గంలో మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన్యవార్ కాన్సిరాం సిద్ధాంతాలను పునికి పుచ్చుకున్నటువంటి బీఎస్పీ తరపున కుమారి మాయావతి నాయకత్వంలో సబ్బండ వర్గాలను అందరినీ కలుపుకొని పాలకుర్తి నియోజకవర్గంలో బీఎస్పి పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర అఖిల్ జిల్లా ఈసి మెంబెర్ తాండ్ర లావణ్య నాయకులు తాండ్ర సిద్దులు చిలుముల అర్జున్ గాదెపాక దాసు మాచర్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

### .....వైద్యాధికారి కోట నరేష్

### మెడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.....



నెల్లికుదురు జులై14 మేజర్ న్యూస్(సూర్య) సీజనల్ వ్యాధులపట్లఅప్రమత్తంగా ఉంటూ పరిశుభ్రతను పాటించాలనితొర్రూరు మెడికల్ హాస్పిటల్ వైద్యాధికారి కోటనరేష్ అన్నారు. సోమవారంమండలంలోని నైనాల గ్రామంలో జన వికాసఆధ్వర్యంలోమెడికేర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.అనంతరం వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ సుమారు 130 మందికిబిపి,షుగర్ పరీక్షలు నిర్వహించిమందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండావ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమెయిన్ కోఆర్డినేటర్ జే శైలజ,ఆర్ఎంపీలసంఘం జిల్లా నాయకులుడాక్టర్ యాకయ్య,బాలవికాస ప్రతినిధులుశోభారాణి, మెడికేర్ సిబ్బందిరాధాకృష్ణ,శ్రీకాంత్,పిఆర్వో కిరణ్, పెరుమాండ్ల పుల్లయ్య,వీరలక్ష్మి,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తీగల దయాకర్ గౌడ్ తండ్రిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల జూలై 14 మేజర్ న్యూస్ (సూర్య):బీఆర్ఎస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ తండ్రి అనారోగ్య కారణంతో హైదరాబాద్ లోని సుప్రజ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గూర్చి వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తీగల దయాకర్ గౌడ్ తండ్రి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే విజయం

### -మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్



దంతాలపల్లి జూలై 14 (సూర్య న్యూస్): మండలం కేంద్రం లో ఫంక్షన్ జరిగిన, స్థానిక ఎన్నికల సమాయత్త ముఖ్య కార్యకర్తల సమావేశం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ సోమవారం మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ దే విజయమని ధీమా వ్యక్తం చేశారు ,భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు నాయకులు ఐకమత్యంతో ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు గ్రామ గ్రామాన పార్టీ బలోపేతంగా ముందుకు తీసుకుపోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల గ్రామ ముఖ్య నాయకులు నూకల వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమా మల్లారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు,నూకల గౌతం రెడ్డి నాగిరెడ్డి వెంకట్ రెడ్డి వీరబోయిన కిషోర్ జాటోత్ కిషన్ దర్శనానికి వెంకన్న లింగయ్య రొయ్యల సురేష్ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎంపిటిసి లుముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఓపెన్ స్కూల్ ప్రారంభం




తరిగొప్పుల జులై 14 మేజర్ న్యూస్ సూర్య పది మరియు ఇంటర్ చదువుకునే వారికి సువర్ణ అవకాశమని జనగామ జిల్లా కమ్యూనిటీ మానిటరింగ్ అధికారి నాగరాజు మరియు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శంకర్రావు అన్నారు తరిగొప్పుల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున వారు హాజరై మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ కు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ చదవడం రాయడం వచ్చినవాళ్లు బడి మధ్యలో మానేసి 14 సంవత్సరాలు నిండిన ఆపై వయసు ఉన్నవారు పదవ తరగతి పరీక్ష రాయడానికి అర్హులని ఇంటర్మీడియట్ పరీక్ష రాయడానికి పదవ తరగతి ఉత్తీర్ణత అయి ఉండి ఆపై తరగతులు చదవలేక మధ్యలో మానేసిన ప్రతి ఒక్కరికి చాలా బాగా ఉపయోగపడుతుందని ఒక సంవత్సరంలోనే ఇంటర్మీడియట్ పరీక్ష రాసి ఉత్తీర్ణులు కావచ్చు అని వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ పరీక్షలు రాయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి జానకి మాట్లాడుతూ తరిగొప్పుల మండల కేంద్రానికి ఓపెన్ స్కూల్ కేంద్రం మంజూరు చేసిన కలెక్టర్కుకు కృతజ్ఞత తెలియజేస్తూ మధ్యలో చదువు మానేసిన యువతి యువకులకు ఇది సువర్ణ అవకాశమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారి సూచించారు ఈనెల 31 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు మరింత సమాచారం కొరకు బానోత్ వసంత్ కుమార్ 9988733085 అనే ఫోన్ నంబర్ కు సంప్రదించాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో నాగరాజు శంకర్రావు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ జానకి కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ వసంత్ కుమార్ సుమలత నాగరాణి అమర్నాథ్ కుమారస్వామి శ్రీనివాస్ సిఆర్పి మహాలక్ష్మి అనూష తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లల నడుమ జన్మదిన వేడుకలు...




మహబూబాబాద్, జూలై 14 మేజర్ న్యూస్ (సూర్య): బంధు, మిత్రులతో ఆనందంగా,అట్టహాసంగా వేలాది రూపాయలు ఖర్చు పెట్టి పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న ప్రస్తుత తరుణంలో సింగపూర్ లో నివాసముంటున్న మర్రి ప్రియరాగ రెడ్డి సోమవారం తను పుట్టిన గడ్డపై అనాథాశ్రమంలో జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ సెక్రెటరీ పరకాల రవీందర్ రెడ్డి తన కూతురు ప్రియరాగ రెడ్డి కోరిక మేరకు మానుకోట లోని దైవకృప అనాథాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బానోత్ వీరన్న అద్యక్షతన అనాథ పిల్లల మధ్య సీనియర్ లయన్స్ క్లబ్ బాధ్యులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, యాళ్ల మురళీధర్ రెడ్డి లు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు%శ్రీ% మాట్లాడుతూ ఎన్ఆర్ఐ గా ఉన్న ప్రియరాగ రెడ్డి తన ప్రతి పుట్టిన రోజును ఇలా అనాథ పిల్లల మధ్య జరుపుకోవాలని నిర్ణయించడం సంతోషం గా ఉందన్నారు.ఆమెకు ఎందరో బంధుమిత్రులు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు లేని అనాథల మీద ప్రత్యేక మమకారంతో వారి నడుమ వేడుక జరుపుకొని వారికి ఒకపూట మంచి భోజనం, పండ్లు, స్వీట్లు అందించే దానిలో ఉండే ఆనందం మాటల్లో చెప్పలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల పుట్టిన, పెళ్లి రోజులు వేడుకలను ఇలాంటి శరణాలయాల్లో జరుపుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిల్లల తోపాటుగా




భోజనాలు చేసి ఎందరికో స్ఫూర్తినీ నింపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాలె కాశీనాథ్,సాదుల సురేష్ బాబు,పారుపల్లి (ఆల్టెక్) రమేశ్, అనుమాల సిద్దార్థ,అనాథాశ్రమం నిర్వాహకులు లోకేష్, పరకాల ఉపేందర్ రెడ్డి, బవిరిశెట్టి శ్రీనివాస్, జర్నలిస్టులు ఎం.ఏ. ఫయీాజ్, ఉదయ్ ధీర్ , నగేష్ గౌడ్, శెట్టి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జీవితాలను మార్చేది చదువు ఒక్కటే







## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత
## జి.ఎన్.కె కన్ స్ట్రక్షన్స్ అధినేత గొరిగే నరసింహా యాదవ్

దేవరుప్పుల జూలై 14 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామ వాస్తవ్యులు గొరిగె నరసింహా యాదవ్ జి.ఎన్.కె కన్ స్ట్రక్షన్స్ అధినేత చిన్నమడూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేశారు. జి.ఎన్.కే కన్ స్ట్రక్షన్స్ ద్వారా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేసిన గొరిగె నరసింహా యాదవ్ సామాజిక సేవ అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళావతి అన్నారు. అనంతరం దాత గొరిగే నరసింహా యాదవ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో పాఠశాలకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వంగ అర్జున్ మైదం జోగేశ్వర్ దుబ్బాక శ్రీనివాస్ మోటికె ఆంజనేయులు గుగులోతు నరేందర్ మంగ వీరస్వామి మొటికే భాస్కర్ గ్రామస్తులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం....







మహబూబాబాద్ జూలై 14 మేజర్ న్యూస్ (సూర్య) ఎస్ సి ఆర్ టి ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ జిల్లాలో ని 15 పీఎం శ్రీ పాఠశాలల్లో ప్రారంభించబడిన అటల్ టింకరింగ్ ల్యాబ్స్ సమర్ధవంతంగా నిర్వహించుటకు ప్రతి పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయుల చొప్పున 45 మంది ఉపాధ్యాయులకు స్థానిక ఆదర్శ పాఠశాల అనంతరం లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం, హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ ప్రారంభించ బడినది. ఈ కార్యక్రమము లో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కన్నా భిన్నంగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులతో పాటు వైజ్ఞానిక పరంగా,శాస్త్ర,సాంకేతిక పరంగా,విద్యార్థులలో ఆలోచనాశక్తిని, సృజనాత్మక శక్తిని, పరిశోధనాత్మక, పరిశీలనాత్మక శక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పాఠశాలలో 10 లక్షల తో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ను ప్రారంభించింది అన్నారు. ఇట్టి ల్యాబ్స్ సమర్ధవంతంగా నిర్వహించుటకు కావలసిన శిక్షణ కూడా ఉపాధ్యాయులకు అందజేయబడుతున్నదనీ, కావున ఇట్టి విషయాలను విద్యార్థుల తల్లిదండ్రులు అవగాహన జేసుకొనేలా వారికి సమాచారాన్ని అందచేసి ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రజలకు నమ్మకం కలిగించాలని తద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని,ప్రభుత్వం కలుగజేసే అన్ని రకాల అవకాశాలను వసతులను విద్యార్థులకు అందించుటలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్, జిల్లా సైన్స్ అధికారి బి. అప్పారావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉపేందర్ రావు, ట్రైనింగ్ నిర్వాహకులు శంషాద్ పాల్గొన్నారు.

# భూపతి పేటలో ఐజెల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన వాంకుడోత్ కొమ్మాలు నాయక్







గూడూరు జూన్ 14 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని భూపతి పేట గ్రామంలో ఐజెల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించగా సోమవారం రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ కార్యక్రమంలో పాల్గొని ఐజెల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలోగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్ భూపతి పేట గ్రామ పార్టీ అధ్యక్షులు గేల రాంబాబు,మండల సీనియర్ నాయకులు కుందారపు వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# టి పి యు ఎస్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం

తరిగొప్పుల జులై 14 మేజర్ న్యూస్ సూర్య ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక ఉపాధ్యాయులు కృషి చేయాలని టి పి యుఎస్ అధ్యక్షులు చల్లా తిరుపతిరెడ్డి అన్నారు సోమవారం రోజున మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పర్యటిస్తూ వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి బలోపేతం చేయాలని వారు తెలిపారు ఉచిత మధ్యాహ్న భోజనం పిల్లలకు యూనిఫార్మ్ నోట్ బుక్స్ లాంటి సౌకర్యాలను ప్రతి ఒక్క విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత విద్యను చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అవరోధించాలని వారు సూచించారు ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీలను పిఆర్సిని వెంటనే అమలు చేయాలని సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ను పునరుద్ధరించాలని బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రంగం మల్లారెడ్డి ప్రభుత్వాన్ని సూచించారు జాతీయ భావాజాలంతో పనిచేస్తున్న సంఘాన్ని ఉపాధ్యాయులు అందరూ ఆదరించి సంఘం బలోపేతానికి కృషి చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుణిగంటి యాదగిరి మండల ప్రధాన కార్యదర్శి తాటికొండ పెద్దన్న జిల్లా ఆదిలు దొంతర శ్రీనివాస్ పవన్ లలిత సిద్ధారెడ్డి మహేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం..

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు

## నూతన రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



దేవరుప్పుల జూలై 14 మేజర్ న్యూస్ (సూర్య):రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం.. గుర్తింపు.. ఆకలి తీర్చే ఆయుధమని దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభ కార్యక్రమానికి దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డులు సన్నబియ్యం ఇయ్యాలనే ఆలోచన రాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు ఎస్సీ ఎస్టీ బీసి మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ ఎండి గులాం రసూల్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న రామ్ చంద్రు నాయక్ ఓడపల్లి రవి బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ దౌపాటి రవి జక్కుల గంగరాజు మాజీ ఎంపీటీసీ ఎండి జాకీర్ పోతిరెడ్డి లీనారెడ్డి బానోతు మహేందర్ గుగులోతు రాజేందర్ నరేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ఒడపల్లి పుల్లయ్య వంగ దశరథ తోటకూరి వెంకన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ యూత్ కాంగ్రెస్ దేవురుప్పుల గ్రామ అధ్యక్షుడు సంతోష్ దౌపాటి నరసింహులు సోషల్ మీడియా నాయకులు మాసంపల్లి సాత్విక్ పటేల్ లొడంగి అశోక్ గనుపాక ప్రదీప్ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ అభిమానులు తరలి వెళ్లారు.

# పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ ఆశీస్సులతో గూడూరు ను అభివృద్ధి పరుస్తాం



## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి

గూడూరు జులై 14 మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్ సహకారంతో గూడూరు ను అభివృద్ధి పరుస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు సోమవారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ గూడూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గూడూరు బస్టాండ్ పునరుద్ధరణ కొరకు 75 లక్షల రూపాయలు సాంక్షన్ గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ లో 30 పడకల నుండి 50 పడకలుగా అప్ గ్రేడ్ చేయడానికి 80 లక్షల రూపాయలు సాంక్షన్ గూడూరు అటవీశాఖ కార్యాలయం నుండి బ్రాహ్మణ పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 2.60 కోట్ల రూ.లతో నిధులు కేటాయించింది గూడూరు మండలం వెంగంపేట నుండి మారంగి బోడు తండ కు వెంగంపేట నుండి కోమటిపల్లి తండాకు బిటి రోడ్డు నిర్మాణానికి 1.60 కోట్ల రూ.లతో లైన్ తండా నుండి వయా కొమ్ములవంచ సీతా నాగారం భూపతి పేట వెంగంపేట లైన్ తండా కోపులతండ మీదిగా బిటి రోడ్డు లింక్ రోడ్డు పునరుద్ధరణ కొరకు 7.00 కోట్ల నిధులు కేటాయించినందున పోరిక బలరాం నాయక్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కోరే కుమారస్వామి కన్నబోయిన వెంకన్న, కుండే కిషన్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, వెంగంపేట మాజీ సర్పంచ్ కట్ల భవాని విష్ణు, భూపతి పేట మాజీ సర్పంచ్ ఆవుల అశోక్ కుమార్ యాదవ్ చిన్నల్లాపూర్ మాజీ సర్పంచ్ ధరంసోత్ బాలు నాయక్, గూడూరు మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, మండల నాయకులు పెద్ద కాసుల కుమారస్వామి, నూనావత్ శీను, యువ నాయకులు మూడు మహేష్, బండారి యుగంధర్, బోడ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

దామెర, జూలై 14, మేజర్ న్యూస్ సూర్య, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఈరోజు వన మహోత్సవంలో భాగంగా అడిషనల్ డి ఆర్ డి ఓ ముఖ్యఅతిథిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలోపర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతీ ఒక్కరు కృషి చాలని అన్నారు. మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరమన్నారు. అడిషనల్ డి ఆర్ డి ఓ ఎం శ్రీనివాస్ తో పాటు ఏవో నరసింహారెడ్డి, ఎంపీడీవో గుమ్మడి కల్పన,ఎంఈఓ రాజేష్ కుమార్,ఏపీవో శారద, ఏపీఎం జాన్సీ,ఎంపీఓ రంగాచారి,పంచాయతీ సెక్రెటరీ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫోటోలో ఉన్న వ్యక్తులు కనిపించినచో సమాచారం ఇవ్వండి

**-ఏనుమాముల సీఐ సురేష్ ఎస్సై రాజు**




ఎనుమాముల, జూలై 14, మేజర్ న్యూస్ సూర్య,నగరంలోని 14వ డివిజన్ ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధి బాలాజీ నగర్ కి చెందిన ఇస్లావత్ శ్రీహితా(22) సంవత్సరాలు అను వివాహిత భర్త మీద కోపం తో ఇద్దరు చిన్న పిల్లలు సాత్విక్ (5) శరణ్య (1) లతో కలిసి ఇంట్లో నుండి తేది ఈనెల ఆరవ తేదీన వెళ్ళి పోయి ఇప్పటి వరకు తిరిగి రాలేదని తెలిపారు. పై ఫోటోలో ఉన్న యువతి, పిల్లల ఆచూకీ ఎక్కడైనా తెలిసినచో పోలీస్ స్టేషన్ కి తెలియజేయాలని ఎనుమాముల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి సురేష్, ఇన్స్పెక్టర్ రాజు తెలిపారు. ఫోన్ నెంబర్స్ నెంబర్ 8712685120 8712685133 కి సమాచారం ఇవ్వాలని వారు కోరారు

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

**దాడికి పాల్పడిన జాగ్రుతి కార్యకర్తలను వెంటనే శిక్షించాలి**

**బిసి సంఘాల జేఏసీ డిమాండ్**



ఆత్మకూరు జూలై 14, మేజర్ న్యూస్ (సూర్య):సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆత్మకూరు మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ నాయకులు మిరియాల కుమార్ కాంగ్రెస్ నాయకులు మత్స్యశాఖ సంఘం చైర్మన్ గుండెబోయిన బిక్షపతి, రైతు సేవా సంఘం జేఏసీ తెలంగాణ కొమురయ్య, టెంకురాల రామారావు, కొమ్ముల శ్రావణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ గడ్డి కుమారస్వామి, రంపిస ప్రభాకర్ ల తో కలిసి ఆత్మకూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తీన్మార్ మల్లన్న పై మరియు తీన్మార్ మల్లన్న ఆఫీస్ మీద జరిగిన దాడిని ఖండించారు . ఈ దాడి సమస్త బీసీ సంఘాల పైన దాడిగా పరిగణిస్తున్నామన్నారు. తీన్మార్ మల్లన్న పైన మల్లన్న ఆఫీస్ పైన దాడికి పాల్పడిన జాగృతి కార్యకర్తలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీ రిజర్వేషన్ కు ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీలకు ఎంత మేలు జరిగిందో ఎమ్మెల్సీ కవిత చెప్పాలన్నారు. ఇలాంటి దాడులను ఎదుర్కోవడానికి బీసీలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.

# అవినీతి పంచాయతీ కార్యదర్శిని విధుల నుండి తప్పించాలి



**- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గుడప్పాడు గ్రామస్తులు, మాజీ ఎంపీటీసీ మాజీ ఉపసర్పంచ్**

ఆత్మకూరు జులై 14, మేజర్ న్యూస్ (సూర్య):- ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తూ ఇంటి పన్నులు నల్ల పన్నులు. ప్రభుత్వ నిధులను నకిలీ బిల్లులు పెట్టి పంచాయతీ సిబ్బంది అకౌంట్ లోకి నిధులు ట్రాన్స్ఫర్ చేసుకున్న పంచాయతీ కార్యదర్శి క్రాంతిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు మాజీ ఎంపీటీసీ బీరం రజనీకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. సోమవారం ఆత్మకూరు మండలం గూడపాడు పంచాయతీ కార్యదర్శి ఓకే రసీదు లు ఇస్తూ పంచాయితీ నిధులను స్వాహా చేశారని జిల్లా పంచాయతీ అధికారి ముందు రుజువైన కూడా అధికారులు సస్పెండ్ చేయకుండా కొమ్ముకాస్తున్నారు. మీరైనా అవినీతి కార్యదర్శని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని అవినీతికి పాలు పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చినట్టు బీరం రజనీకర్ రెడ్డి తెలిపారు . మండల అధికారులు అండదండలతోటే అవినీతికి పాల్పడ్డ కూడా ఎందుకు సస్పెండ్ చేయడం లేదని జిల్లా ఉన్నతాధికారులను మాజీ ఎంపీటీసీ బీరం రజనీకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విసం శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించకుంటే పంచాయతీ కార్యదర్శి అవినీతికి పాల్పడ్డ వివరాలతో కూడిన ఫ్లెక్సీ ని కొట్టించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామస్తులతో కలిసి ఏర్పాటు చేసి అక్కడే ధర్నా రాస్తారోకో నిర్వహిస్తామన్నారు. అధికార పార్టీ అండదండలతో అవినీతికి పాల్పడుతున్నా కూడా చర్యలు తీసుకోకపోవడం ఎనకవున్న ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

# నిరుపేదలకు ఇండ్లు ఇస్తుంటే జీర్ణించుకోలేక బిజెపి బారాస పార్టీలు ఇష్టానుసారం మాట్లాడటం మంచి పద్ధతి కాదు



**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టె వెంకన్న**

గూడూరు జూలై 14 మేజర్ న్యూస్ (సూర్య): నిరుపేదలకు ఇల్లు ఇస్తుంటే జీర్ణించుకోలేని బిజెపి బారసా పార్టీలు ఇష్టానుసారంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టె వెంకన్న అన్నారు సోమవారం రోజున మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ

గూడూరు మండలం ఏజెన్సీ ప్రాంతం మై నందువల్ల స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ రెవెన్యూ హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లతో మాట్లాడి అదనంగా నియోజవర్గానికి 1000 ఇండ్లు తీసుకురావడం జరిగిందని టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వం ఈరోజు తుంగతుర్తి సభలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసే కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల పైగా రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని గూడూరు మండలం అంటేనే మన ఎమ్మెల్యే గారికి ఎనలేని ప్రేమ అభిమానం అందుకే అభివృద్ధి విషయంలో 200 కోట్ల రూపాయల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ రోడ్ల మరియు సైడ్ డ్రైనేజ్ పైపు లైన్స్ నిర్మాణం మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు గూడూరు మండలంలో పెట్టడం జరిగిందని గూడూరు నుండి కేసముద్రం ఫోర్ లైన్స్ రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే చేపట్టడం జరుగుతుందని జగన్ నాయకులగూడెం గూడెం నుండి అర్పణ పెల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని నాయకపల్లి నుండి పెనుగొండ వరకు డబల్ రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగిందనిగూడూరు మండలంలోని వివిధ గ్రామలలో గ్రామపంచాయతీ బిల్డింగులు మరియు అంగన్వాడీ బిల్డింగులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,జిల్లా సహాయ కార్యదర్శి ఆరెం వీరస్వామి,జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్,మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ర్యాలీ నిర్వహించిన గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు






నర్సంపేట జులై 14మేజర్ (న్యూస్) సూర్య నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు "మొక్కలు నాటండి – పర్యావరణాన్ని కాపాడండి" అనే నినాదంతో అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్డు చౌరస్తా వరకు భారీ గ్రీన్ ర్యాలీని నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు గారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని దానిని నివారించే మార్గాలను అన్వేషించాలని తెలిపారు. పర్యావరణ కాలుష్యం పెరిగి భవిష్యత్తులో మనం పీల్చే గాలిని కూడా కొనుక్కోవాల్సిన పరిస్థితులు వస్తాయని అన్నారు. ఈ పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలంటే చెట్లు నాటడం ఒకటే సరైన మార్గమని అన్నారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ పుట్టినరోజున తప్పకుండా ఒక మొక్కను నాటి దానిని పర్యవేక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పవన్, పూర్ణచందర్, రాజు, రాధా, వీరన్న,అజయ్, మహేష్,సోనీ, శంకర్, మహేందర్, హుస్సేన్, కృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పి ఆర్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నకిరెడ్డి మహేందర్ రెడ్డి



నర్సంపేట జూలై 14 మేజర్ (న్యూస్) సూర్య ఇటీవల జరిగిన పిఆర్టియు జిల్లా కమిటీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాకిరెడ్డి మహేందర్ రెడ్డి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందిఈ కార్యక్రమంలో, నల్లబెల్లి మండల అధ్యక్షులు ఉడుత రాజేందర్, ప్రధాన కార్యదర్శి భానోత్ కృష్ణ ఉపాధ్యాయులు పురం బద్రీనాథ్, కర్ణ కంటి రామ్మూర్తి, రాజశేఖర్ ,రాజన్ బాబు ,సిఆర్పి రవి పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ముని మనవడు సంపత్ మృతి

### మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి జూలై 14 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి పట్టణ కేంద్రంలో భారత రాష్ట్ర సమితి యువజన నాయకుడు చిట్యాల ఐలమ్మ ముని మనుమడు చిట్యాల సంపత్ అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందగా ఆయన పార్థివదేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి నివాళులు అర్పించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పార్టీ నాయకులు భానోత్ మహేందర్ నాయక్, దొంతమల్ల గణేష్,కోల నారాయణ,కమ్మగాని మధు, మహమ్మద్ యాకుబ్, కీర్తి రాజ్ కమల్, ఉప్పల సాయి మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర్ ఆలయంలో శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి ప్రత్యేక పూజలు



పాలకుర్తి జూలై 14 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువుశ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధుసూదన చారి కి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి, ప్రసాదం అందజేశారు. ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు,పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న,అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కోసం అనివార్యమైన నిబంధనలు తొలగించాలి ...

### సాంకేతిక సమస్యలతో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇక్కట్లు...

### బి అజయ్ సారధి రెడ్డి



మహబూబాబాద్ జూలై 14 మేజర్ న్యూస్ (సూర్య) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం, ఇందిరమ్మ లబ్ధిదారుల తో కలిసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్( స్థానిక సంస్థలు)కు ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై వినతి పత్రం అందించి సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కోసం అనివార్యమైన నిబంధనలను తొలగించాలని,సాంకేతిక సమస్యలతో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇక్కట్లు పడుతున్నారని వారి సమస్యలను నివృత్తి చేసి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు. ముఖ్యంగా గత 10 ఏండ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేద ప్రజలందరికీ 58 జీవో కింద ఇంటి పట్టాలు ఇస్తామని అర్జీలు స్వీకరించి (10,000) పదివేల మంది మహబూబాబాద్ పట్టణంలో అప్లై చేసుకుంటే కేవలం ఒకసారి 650 మందికి, మరొకసారి 625 మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా రేకులు వేసుకొని, బెంగళూరు పెంకతో ఇల్లు నిర్మించుకొని ఇబ్బందులు పడుతూ నివాసముంటున్న పేద ప్రజలకు పట్టాలు లేవు అనే సాకుతో ఇందిరమ్మ ఇల్లు అధికారులు మంజూరి చేయడం లేదన్నారు. మహబూబాబాద్ పట్టణంలో అన్ని వార్డులలో అర్హులైన వారు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన అనేక కోరీలతో ఇక్కట్లు పడుతున్నారన్నారు. 2004లు 2009 కాంగ్రెస్ ప్రభుత్వంలో నాడు ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారందరికీ ఇండ్లు మంజూరి అయ్యాయని, ఆపద్ధతిని నూతనంగా వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు. ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇంటి పన్ను,వాటర్ బిల్స్,కరెంట్ బిల్స్ కడుతున్నారని వీరందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. 67 గజాలలో మాత్రమే ఇంటి నిర్మాణం చేయాలని అధికారులు ఇలాంటి ప్రతిపాదనలను సడలించాలన్నారు. 22వ వార్డులో దాన వీరన్న, వద్దిచరన్ లబ్ధిదారులు ముగ్గుపోసుకున్నా కూడా ఒకరి అడ్రస్ మీద ఒకరి అడ్రస్ ఇలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులు వద్దిచరణ్,దార వీరన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్,సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న, వంగూరి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# రామన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలి...





### మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.. కేసముద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమీక్షా సమావేశం...

కేసముద్రం, జూలై 14: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశమునకు మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...సర్వేలన్నీ మన వైపే ఉన్నాయని, రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించినా పక్కాగా 100 ఎమ్మెల్యే సీట్లు గెలుపొందడం ఖాయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఒక అబద్ధాల కోరని ఆరోపించారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామానా గులాబీ జెండా ఎగర వేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని అన్నారు.మనం చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకి తీసుకెళ్లి వారికి నిజాలు తెలి యజేసే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసు కోవాలని,కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు.రైతులకు సాగునీరు అందించి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది మన కేసీఆర్ అయితే కనీసం రైతులకు సాగునీరు అందియ్యక వారి కళ్ళల్లో కాంగ్రెస్ పార్టీ కన్నీరు నింపుతుందని అన్నారు.నాట్లకి నాట్లకి మధ్యన రైతు బంధు వేసింది మన కేసిఆర్ అయితే,ఓట్లకి ఓట్లకి మధ్యన రైతు భరోసా వేసింది ఈ కపట కాంగ్రెస్ ప్రభుత్వం అని, మధ్యలో రెండు సార్లు రైతుభరోసా ఎగ్గొట్టిందని ఆరో పించారు.ఈ విషయం ప్రజలకి అర్థం అయ్యేలా చేయాలని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.కాగా పార్టీని మోసం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి సభ్యులు రావుల శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్,టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, సీనియర్ నాయకులు ఊకంటి యాకూబ్ రెడ్డి, నీలం దుర్గేష్, జాటోత్ హరీష్ నాయక్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, సట్ల వెంకన్న, మోడం రవీందర్ గౌడ్, చిత్ర యాకాంతం గౌడ్, గుంజపొడుగు కొమ్మన్న, ఘనపారపు రమేష్, నల్ల కిరణ్ కుమార్, పాయిరాల శరత్ యాదవ్, అన్నపాక వెంకన్న, రమేష్, ఈసం లక్ష్మీనారాయణ తోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు శారద నాట్యమండలికి ప్రశంస



వరంగల్ 14 మేజర్ న్యూస్ (సూర్య)ఈనెల 13,14 తేదీలలో నిర్వహించిన తనికెళ్ళ భరణి రంగస్థలం స్వర్ణోత్సవాలలో భాగంగా నిన్న రవీంద్ర భారతి హైదరాబాద్ లో ఓరుగల్లు నుండి ఓరుగల్లు శారద నాట్యమండలి ఆధ్వర్యంలో తనికెళ్ళ భరణి రచించిన చల్ చల్ గుర్రం అనే హాస్యనాటికను ప్రదర్శించి ఓరుగల్లు కీర్తిని ఇనుమడింప చేసారు.ఈ సందర్భంగా భరణి మాట్లాడుతూ తనకు ఈ నాటకం అంటే చాలా ఇష్టమని,శారద నాట్యమండలి వారు చక్కగా ప్రదర్శించారని కొనియాడారు.ఈ హాస్య నాటిక రవీంద్ర భారతి లోని ప్రేక్షకులందరినీ నవ్వులలో ముంచెత్తిందన్నారు.శారద నాట్యమండలి కార్యదర్శి జేఎన్ శర్మ మాట్లాడుతూ ఈ స్వర్ణోత్సవాలలో మొత్తం భరణి రచించిన ఐదు నాటకాలను ప్రదర్శిస్తూ ఉండగా నాలుగు నాటకాలు హైదరాబాదుకు చెందిన సంస్థలకే ప్రదర్శనకు ఎంపిక చేయగా ఒక్క వరంగల్ వారికే చల్ చల్ గుర్రం నాటిక ప్రదర్శించడానికి అవకాశం లభించడం ఎంతో ఆనందదాయకం అన్నారు.నిర్మాత జె. ఎన్. శర్మ ,దర్శకత్వం సోల్జర్ షఫీ, నటీనటులు జే.ఎన్. శర్మ, సోల్జర్ షఫీ మహమ్మద్, కోడం సురేందర్ ,కుసుమ సుధాకర్, గుడివాడ లహరిగారలు నటించారు

# నిబంధనలు పాటించని మెడికల్ షాపులకు నోటీసులు



మరిపెడ,జూలై 14,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపల్ కేంద్రలో ప్రభుత్వ, వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలు పాటించని పలు మెడికల్ షాపులకు మహబూబాబాద్ డ్రగ్ ఇన్ స్పెక్టర్ సస్పెన్షన్ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గతంలో మండల కేంద్రంలో నోటీసులు ఇచ్చిన పలు షాపుల్లో సోమవారం డ్రగ్ ఇన్ స్పెక్టర్ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ టూ జడ్ మెడికల్ షాపులో డ్రగ్ రూల్స్ కు సంబంధించి పలు నియమాలు పాటించలేదని సదరు షాపు నిర్వాహకుడు మూడు శ్రీకుమార్ కు పరిమిత సమయంతో కూడిన సస్పెన్షన్ ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలుస్తోంది.అదే విధంగా మండల కేంద్రంలోని మరో నాలుగు షాపులకు కూడా నోటీసులు ఇచ్చినట్లు సమాచారం.కాగా తనిఖీలకు వచ్చిన అధికారిని వివరణ కోరగా ఎలాంటి స్పందన లేకపోవటం గమనార్హం.

### చిన్న ఎల్లాపూర్ పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి బుక్స్ , పలకల బహుకరణ



గూడూరు జూన్ 14 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని చిన్న ఎల్లాపూర్ పాఠశాల జిపిఎస్ టి డబ్ల్యూ పాఠశాలలోనీ ప్రధానోపాధ్యాయులు గుగులోతు నరసింహ టీచర్ పులుసం పాపారావు ఈసం వినోద పాఠశాలను నడుపుతున్న విధానం చూసి పూర్వ విద్యార్థి డాక్టర్ యాకూబ్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పలకలు మరియు తెలుగు ఇంగ్లీష్ చూసీ వ్రాత ప్రింటెడ్ బుక్కులను బహుకరించారు బుక్కులు బహుకరించిన డాక్టర్ యాకుబ్ నీ హెచ్ ఏం నరసింహ నాయక్ అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ధర్మసత్ బాలు నాయక్ గుగులోతు వెంకటరామ్ నాయక్ బాలునాయక్ ఆవుల కుమారస్వామి రవి కుమారస్వామి లక్కం యాకయ్య వడ్లకొండ యాకయ్య గుగులోతు సురేష్ ధరమ్ సోత్ సతీష్ సంతోష్ పాల్గొన్నారు.

# కోర్టు పేషిలకు హాజరుకాని నిందితుడికి రిమాండ్

మరిపెడ,జులై 14,మేజర్ న్యూస్(సూర్య):కోర్టు వాయిదాలకు హాజరు కాని నిందితుడికి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు కోర్టు సోమవారం రిమాండ్ విధించింది. ఇటీవల మరిపెడ పోలీసు స్టేషన్లో ఓ కేసులో నిందితుడుగా ఉన్న మరిపెడ మండలం వాల్యా తండాకు చెందిన తేజావత్ వీరన్న కోర్టు పేషిలకు హాజరు కాకపోవడంతో కోర్టు నుంచి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది.ఈ మేరకు మరిపెడ పోలీసులు తేజవాత్ వీరన్న ను తొర్రూర్ కోర్టులో జడ్జి ఎదుట హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..



### ఎస్ఐ మురళీధర్ రాజ్..

కేసముద్రం, జూలై 14: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మురళీధర్ రాజ్ విద్యార్థినిలకు సూచించారు.సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధి, అమీనాపురం లోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు విద్యార్థిని లకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని అన్నారు. విద్యార్థినిలు పరిచయం లేని వ్యక్తులకు తమ ఫోటోలను షేర్ చేయవద్దని, అవసరం మేరకే సెల్ ఫోన్లు ఉపయోగించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకోవాలని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలి



### కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
### కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజల్లో చర్చించాలి
### మాదాపురం ఎంపీటీసీ పరిధి సన్నాహక సమావేశం
### - బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల జూలై 14 మేజర్ న్యూస్ (సూర్య):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ నాయకులు గెలిచేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని, ఐకమత్యంగా ముందుకెళ్లాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి సూచించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం దేవరుప్పుల మండలంలోని మాదాపురం ఎంపీటీసీ పరిధి గ్రామాలకు సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలలుగా చేసినటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ జండా ఎగిరేసేలా కృషి చేయాలని, నాయకులకు వెన్నుదన్నుగా జిల్లా నాయకత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఐకమత్యంతో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొని జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచుల స్థానాలు పూర్తిస్థాయిలో మెజార్టీ సాధించేలా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండల్లో జరిగినటువంటి కుంభకోణాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కకుండా కేవలం కాంగ్రెస్ నాయకులు వాళ్ల అనుబంధ నాయకులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించుకున్నారని, రైతు భరోసా, రైతు రుణమాఫీ అమలు చేయకపోవడం మూలంగా రైతాంగం పూర్తిగా నిరాశుృలయ్యారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలతో చర్చించాలని ఆరు గ్యారెంటీలు అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడుతున్నారని రానున్న రోజుల్లో బీఆర్ఎస్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదాపురం ఎంపీటీసీ పరిధి ఇన్చార్జ్ జోగు సోమనరసయ్య మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య ప్రధాన కార్యదర్శి చింత రవి మాదాపురం గ్రామ ఇన్చార్జ్ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి ఏఎంసీ మాజీ డైరెక్టర్ కూతాటి నరసింహులు మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ దేవుని గుట్ట తండా ఇంచార్జ్ సుడిగెల హనుమంతు లకావత్ తూర్పు తండా ఇంచార్జ్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ దుబ్బ తండా ఇంచార్జ్ గండిపల్లి యాకయ్య జిల్లా యువజన నాయకులు వంగ అర్జున్ సీనియర్ నాయకులు మడికొండ ఎల్లయ్య మాదాపురం గ్రామ మాజీ అధ్యక్షులు చిలుకాని రాజు ప్రధాన కార్యదర్శి శ్రీమంతోజు సోమన్న మాజీ అధ్యక్షులు చిలుకాని శ్రీను చిలుకాని నాగరాజు పంజాల రాములు సీనియర్ నాయకులు పేరపు కృష్ణయ్య జానకి రాములు మాచర్ల కిష్టయ్య మండల ముఖ్య నాయకులు గ్రామ కార్యకర్తలు యువజన నాయకులు పాల్గొన్నారు.